అక్రమార్కులపై

పీడీయాక్టు

- రుణఅక్రమాల్లో మరో 11మంది అరెస్ట్
- ఇతర ప్రాంతాల నుంచి ఫిర్యాదులు
- పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

6

ఆపదలో.. ఆదివాసీ!

- ఇప్పటికీ దరిచేరని అభివృద్ధి ప్రణాళికలు
- ఉనికి కోసమే పోరాడాల్సిన దౌర్భాగ్యం..!




నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

16

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

ఖమ్మం

బుధవారం 9 ఆగస్టు 2017

వెనకబడిన రుణాలు

- రుణమివ్వని బీసీ కార్పొరేషన్
- అప్పులుతెచ్చి డిపాజిట్లు చేసిన నిరుద్యోగులు
- పెరుగుతున్న వడ్డీలు
- రెండేళ్లుగా కార్యాలయాల చుట్టూ లబ్ధిదారుల ప్రదక్షిణ

ఆకాశంలో మబ్బులు చూసి ఉన్న నీళ్లు పారబోసుకున్నట్లుంది జిల్లాలో బీసీ కార్పొరేషన్ రుణ లబ్ధిదారుల పరిస్థితి.. ప్రభుత్వం ఇచ్చే రుణంతో ఉపాధి పొందా లనుకున్న నిరుద్యోగులకు రెండేళ్లుగా నిరాశే ఎదురవుతోంది. దీనికి తోడు సబ్సిడీ రుణం పొందేందుకు బ్యాంకు డిపాజిట్‌కోసం చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటున్నారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం



11

అడ్డ డిగ్రీలతో

ఫార్మసీ దందా..

- సర్టిఫికెట్ ఒకరిది దుకాణం మరొకరిది
- అరకొర అవగాహన తోనే విక్రయాలు
- నెలకు రూ.5వేల వరకు పారితోషకం
- జిల్లాలో సగానికిపైగా పత్రాలు లేకుండానే
- పట్టించుకోని అధికారులు



11

వైద్యం వ్యాపారంగా మారిన ప్రస్తుత రోజుల్లో ఫార్మసీ కేంద్రాలు కాసుల కార్ఖానాలుగా మారాయి. అనేక మంది అద్దె పట్టాలతో దుకాణాలు ఏర్పాటు చేసి అరకొర జ్ఞానంతో మందులు విక్రయిస్తున్నా రన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అనేక దుకాణాలు అసలు సర్టిఫికెట్లు లేకుండా నిర్వ హిస్తున్నట్లు సమాచారం. ఇదంతా బహిరంగ రహస్యమే అయినా అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం


గెలుపు.. పరుగు తీసే..

పేదరికం ఆ చిన్నారుల సంకల్పాన్ని అడ్డుకోలేకపోయింది. ఇద్దరు ఆడపిల్లలు ఆ కుటుంబానికి క్రీడా ముత్యాలయ్యారు. అథ్లెటిక్స్‌లో ట్రాక్‌పై పలు విభాగాల్లో రాణిస్తున్నారు. దంగల్ సినిమాను తలపించేలా తండ్రి అన్నీ తానై తన ఇద్దరు కూతుళ్లను మేలిమి బంగారంగా తీర్చిదిద్దాడు. ఒక సాధారణ ఆటోడ్రైవర్‌గా తన జీవితాన్ని సాగిస్తూ ఇద్దరు కుమార్తెలకు నచ్చి, మెచ్చిన ఆటల్లో తనవంతు ప్రోత్సాహాన్నిస్తూ వారికి అన్నీ తానై మురిసిపోతున్నాడు.

- కొత్తగూడెం క్రైం

అథ్లెటిక్స్‌లో రాణిస్తున్న కొత్తగూడెం అక్కాచెల్లెళ్లు ట్రేస్‌వాకింగ్‌లో ప్రతిభ చూపుతున్న సుస్మిత, సుష్మ

భద్రాద్రి కొత్తగూడెం జిలా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని మధుర బస్తీలో నివాసముండే దాసరి బాబులాల్, మణిలకు ఇద్దరు ఆడపిల్లలు. పేద కుటుంబానికి చెందిన బాబులాల్ ముగ్గురు అన్నదమ్ముల్లో మొదటివాడు. తండ్రి సంపాదించిన ఆస్తిలో ముగ్గురు అన్నదమ్ములు పంచుకోగా తన వాటా గా వచ్చిన చిన్నవాటి ఇంట్లో నివాసముంటూ ఆటోడ్రైవర్‌గా కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తనకు తానుగా నేర్చుకున్న టైలింగ్‌ను ప్రవృత్తిగా ఉంటూ తన ఇద్దరు కుమార్తెలను జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీ లకు పంపుతున్నారు. తండ్రి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారిద్దరు పాల్గొన్న ప్రతీ పోటీలో పతకాల పంట పండిస్తున్నారు.



రేస్ వాకింగ్ చేస్తున్న సుష్మిత



కాలేజీ ఈవెంట్‌లో బహుమతి సాధించిన సుష్మిత



10కే రన్‌లో బహుమతి సాధించిన సుష్మ

గురువుల ఆశీస్సులతోనే పతకాలు: దాసరి సుష్మ

జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలంటే ఆ ఆటకు చెందిన గురువుల వద్ద శిక్షణ తప్పనిసరి. అథ్లెటిక్స్‌లో నాన్న ప్రోత్సాహంతో ప్రవేశించా. అక్కతో పాటే ప్రాక్టీస్ చేస్తుండటంతో మొదటగా పెద్దగా భయం కలగలేదు. ఉదయాన్నే అక్కతో పాటే గ్రౌండ్‌కు వెళ్లడం గురువు ఆనంద్ చెప్పిన వ్యాయామాలు చేయడం తరువాత రన్నింగ్, ట్రేస్‌వాకింగ్, లాంగ్‌జంప్, జావలిన్ త్రోలో నైపుణ్యం సాధించాను.

నాన్నతో మైదానానికి వెళ్లేవాళ్లం: దాసరి సుస్మిత

చిన్నతనంలో రోజు నాన్న ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో వాకింగ్‌కు వెళ్లేవారు. నేను చెల్లి నాన్నతో వెస్తామని అడిగేవాళ్లం. కాదనలేక రోజు తీసుకెళ్లేవారు. నన్ను చెల్లిని గ్రౌండ్‌కు పరిచయం చేసిన మొదటి గురువు మానాన్నే. ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌కు రోజు వస్తున్న మమ్మల్ని గమనించిన కోచ్ ఆనంద్ ట్రేస్ వాకింగ్, రన్నింగ్ చేయమని సలహా ఇచ్చారు.

నేను ఏం కావాలనుకున్నానో నా కూతుళ్లు చేసి చూపిస్తున్నారు: బాబులాల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం పట్టణంలో పేద కుటుంబానికి చెందిన మా కుటుంబంలో నేనే పెద్దవాణ్ని. ఇంటికి దగ్గరలోనే ప్రకాశం స్టేడియం గ్రౌండ్ ఉన్నా .. ఆర్థిక ఇబ్బందులతో ప్రాక్టీస్‌కు వెళ్లలేదు. నాన్న అకాలమరణంతో ఇంటి భారం మీద పడింది. దీంతో టైలింగ్ నేర్చుకుం టూ.. మధురబస్తీలో అమ్మతో పాటు చిన్న బడ్డీ దుకాణం పెట్టుకుని జీవనం సాగించాను. ఈ క్రమంలో క్రీడలు, వ్యాయమం లాంటివి వినడానికే తప్ప సమయంలేక, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏమీ సాధించలేదు. నా ఇద్దరు కుమార్తెలు సుస్మిత, సుష్మలు చిన్న వయస్సులోనే క్రీడల పట్ల ఆసక్తి ఉండటంతో వారిని నేనే ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌కు తీసుకువెళ్లాను. చిరుప్రాయంలోనే అథ్లెటిక్స్‌లో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతుంటే ఒక తండ్రిగా ఎంతో గర్వంగా ఉంది.

సుస్మిత చదువుకొనసాగిందిలా..

- 10వ తరగతిని కొత్తగూడెం పట్టణంలోని శ్రీరామచంద్రా బాలికల ఉన్నత పాఠశాలలో చదివింది. 10వ తరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో ఉత్తీర్ణురాలైంది.
- ఇంటర్‌ను కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూప్‌లో మొదటి స్థానంలో ఉత్తీర్ణురాలైంది.
- డిగ్రీ కొత్తగూడెం పట్టణంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (మాథ్స్)లో ప్రథమస్థానంలో ఉత్తీర్ణురాలైంది.

సుష్మ చదువుకొనసాగిందిలా...

- 10వ తరగతి కొత్తగూడెం పట్టణంలోని శ్రీరామచ్రందా బాలికల ఉన్నత పాఠశాలలో చదివింది. 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో స్కూల్ టాపర్‌గా నిలిచింది.
- ఇంటర్‌ను కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూప్‌లో ప్రథమస్థానంలో ఉత్తీర్ణురాలైంది.
- ప్రస్తుతం డిగ్రీ చదువుతోంది.

బడికెళ్లడానికి ఆరు కిలోమీటర్లు నడిచేవాణ్ని

బొమ్మెర్ల బాలకృష్ణ, ఎస్ఐ దుమ్ముగూడెం



ఇంటర్వ్యూ Interview

' ఆరుకిలోమీటర్లు నడిచి చదివిన శ్రమ వృథాకాలేదు. పేదకుటుంబం నుంచి వచ్చాను. ఒక ఎకరం సొంత పొలం ఉంది. నాన్న తాళ్లు గీసి చదివించారు. తొలినాటి నుంచి చదువుల్లో మొదటిశ్రేణిలో ఉండేవాడిని. మెరిట్ విద్యార్థిని కావడంతో ఇంటర్, డిగ్రీ చదువులు ప్రైవేటు కళాశాల్లో సైతం ఉచిత విద్య, వసతి పొందాను. అన్న, అక్కల మార్గదర్శకత్వంలో ముందుకు నడిచా. వారిద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా 2008లో ఒకేదఫా ఉద్యోగం సాధించడమే నాకు స్ఫూర్తి. ఎస్ఐ శిక్ష ణ న్యాయ విభాగంలో గోల్డ్‌మెడల్ లభించింది. ' అంటూ వివరించారు ఎస్ బొమ్మెర బాలకృష్ణ. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ ముచ్చట మీకోసం..

- దుమ్ముగూడెం

గీత వృత్తి కుటుంబం మాది...

అమ్మ యాకమ్మ, నాన్న లక్ష్మయ్యలకు మేము ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి. మాది మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం చిన్ననాగారం గ్రామం. సొంత పొలం కేవలం ఎకరమే ఉండటంతో నాన్న తాళ్లు గీసి మమ్మల్ని చదివించడానికి ఎంతో శ్రమించారు.

నడిచి వెళ్లేవాడిని

ఐదో తరగతి వరకు చిన్ననాగారంలో, పది వరకు ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలలో చదివా. రోజూ బడికి వెళ్లడానికి నడవాల్సి వచ్చేది. తొమ్మిదిలో నాన్న సైకిల్ కొనిచ్చారు. రోజు ఆరు కిలోమీటర్లు అలా వెళ్లేవాడిని.

'పది'లో మండల టాపర్‌ను..

మహబూబాబాద్ ఎస్‌వీ కళాశాలలో ఇంటర్, హన్మకొండ వాగ్దేవి కళశాలలో డిగ్రీ, పీజీ ఉస్మానియాలో చదివాను. పదోతరగతిలో మండల టాపర్, ఇంటర్‌లో 94శాతం మార్కులు సాధించాను. ఉద్యోగం వచ్చాక 2014లో రమ్యతో వివాహమైంది.

ప్రముఖుల ఆదర్శంతో..

నేను చదివిన పాఠశాల నుంచి ఎంతో మంది ప్రముఖులున్నారు. వీరిలో రాములు ఐసీఎస్, వాలీబాల్ ఇండియన్ కెప్టెన్ నారాయణలను ఆదర్శంగా తీసుకొన్నాను. హన్మకొండ కళాశాలలో రాజయ్య సారు ఆలోచనలు, మార్గనిర్దేశకం నాకెంతో ప్రయోజనకరమైనాయి.

భక్తుల కొంగుబంగారం తీర్థాల సంగమేశ్వరుడు

ఖమ్మం రూరల్: కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తులు కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడు రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వరుడు. కొన్ని వందల ఏళ్లక్రితం తీర్థాల గ్రామంలో కొలువైన పరమశివుడికి ప్రతీ ఏడాది శివరాత్రి పర్వదినంనాడు ఆలయంలో పెద్ద ఎత్తున జాతర నిర్వహిస్తారు. ఈజాతరకు జిల్లాతోపాటు ఇతర జిల్లాలనుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వచ్చి మొక్కులు చెల్లించుకొంటారు. ఇక్కడ ఉన్న నదులు కలిసి త్రివేణిసంగమంలో (మునిగి) స్నానమాచరించి స్వామివారిని దర్శించుకొంటే సకల రోగాలు వెంటనే నయమైపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీంతో ఈ ఆలయంకు పెద్ద ఎత్తున వచ్చిస్వామివారికి



మొక్కులు చెల్లించుకుంటారు. ఎక్కడా లేనివిధంగా ఈ ఆలయంలో శివరాత్రి పర్వదినాన శివుడికి, గంగా పార్వతిలతో స్వామివారికి కల్యాణం జరిపించడం విశేషం.

పదిమంది సిబ్బంది ఉంటే పీఎఫ్ పరిధిలోకి..

కేటీపీఎస్(పాల్వంచ): ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు వృద్ధాప్యంలో కొంత ఆర్థిక వెసులు బాటు కల్పించాలనే లక్ష్యంతో గ్రాట్యుటీ చెల్లింపు చట్టాన్ని రూపొందించారు. సుదీర్ఘ కాలం సంస్థ ప్రగతికి సేవలందించిన కార్మికులకు యాజమాన్యం కృతజ్ఞతా పూర్వకంగా ఇచ్చే ప్రతిఫలమే గ్రాట్యుటీ 1999ఫిబ్రవరి 1వతేదీన, తర్వాత ఉద్యోగంలో చేరిన ఈపీఎఫ్ చట్టం 1952అండ్ పెన్షన్ స్కీం 1995పరిధిలోకి వస్తారు. అట్టి వారందరికీ గ్రాట్యుటి చట్టం 1972అమలు జరుపుతూ ట్రాన్స్‌కో టీవోవో నెంబర్ 85ద్వారా ఉత్తర్వులు జారి చేసింది. 10మంది లేదా అంతకన్న ఎక్కువమంది పనిచేసే దుకాణాలు ఇతర సంస్థలు అన్నింటింకి ఈచట్టం వర్తిస్తుంది. ఒకసారి గ్రాట్యుటీ చట్టం వర్తింప చేసిన తర్వాత ఉద్యోగుల సంఖ్య 10కితగ్గినా వారికి గ్రాట్యుటీ చట్టం అమలు పర్చాల్సిన బాధ్యత యాజమాన్యానికే ఉంది. ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు వేరే విధమైన గ్యాట్యూటీ పథకం అమలు పరిచే సందర్భంలోనూ ఏ సంస్థ అయినా గ్రాట్యుటీ చట్టం 1972కంటే అధిక ప్రయోజనాలు చేకూర్చుతుందని ప్రభుత్వం భావించిన సందర్భంలోనూ ఈచట్టంనుంచి మినహాయింపు ఇవ్వవచ్చు.



సెప్టెంబరు నాటికి బహిరంగ

మల, మూత్ర విసర్జన రహిత జిల్లా కావాలి

- గ్రామాల్లో ప్రజాప్రతినిధులే కీలకం
- మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించండి
- సర్పంచులు, గ్రామకార్యదర్శుల సమావేశంలో
- డ్వామా పీడీ మురళీధర్‌రావు, డీపీవో శ్రీనివాసరెడ్డి

ఖమ్మం కలెక్టరేట్: సెప్టెంబర్ నాటికి జిల్లాను బహిరంగ మల మూత్ర విసర్జన రహిత జిల్లాగా ప్రకటించాలన్నది లక్ష్యమని దీనికోసం గ్రామ స్థాయి నుంచి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేసేందుకు సమష్టిగా కృషిచేయాలని నీటియాజమాన్య సంస్థ, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ మురళీధర్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరెడ్డి కోరారు. మంగళవారం ఖమ్మంలోని టీటీడీసీ సమావేశ మందిరంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు, గ్రామకార్యదర్శులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీధర్‌రావు మాట్లాడుతూ.. జిల్లాలో 45వేల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందన్నారు. దీనికోసం ప్రభుత్వం లబ్ధిదారులకు ఐకేపీ ద్వారా నిర్మాణ సామగ్రిని అందిస్తుందని ఆ తర్వాత జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా మిగిలిన పెకాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా లబ్ధిదారులను మరింత ప్రోత్సహించాలని ఆయన కోరారు. దీనికోసం గ్రామ స్థాయిలో సర్పంచులు ప్రధాన పాత్రను పోషించాలని కోరారు. గ్రామస్థాయిలో సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు సమష్టిగా కృషి చేయాలన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు తరచుగా పర్యవేక్షించి మరుగుదోడ్ల నిర్మాణాల సహకరించాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. బహిరంగ మల,మూత్ర విసర్జన రహిత గ్రామాలుగా రూపుదిద్దుకునేందుకు కలెక్టర్ కృషిచేస్తున్నారని, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ఈ పథకంపై ప్రజలను చైతన్య పరచాలన్నారు. తక్కువ ఖర్చుతో మరుగుదొడ్డిని నిర్మించే విధానంపై స్లైడ్ షోల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడారు. పాలేరు సర్పంచి మాద వీలత మాట్లాడుతూ.. మరుగుదొడ్ల బిల్లులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. మరో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో లబ్ధిదారులు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించకుండా మొండికేస్తున్నారని, ఇంకొందరేమో నిర్మించినా వినియోగించడంలేదని అన్నారు. దీనికి స్పందించిన అధికారులు గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్డి లేకుంటే ఇక ముందు నుంచి రేషన్ సరుకుల సరఫరాను నిలిపివేయడానికి, విద్యుత్ కనెక్షన్ తొలగింపు లాంటి చర్యలు తీసుకోవడానికి సంకోచించేది లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా లబ్ధిదారులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేసుకోని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఏపీడీ ఇందుమతి, ఐకేపీ ప్రా జెక్టు మేనేజర్ వసంతసేన, డీపీఎంలు శ్రీని వాసరావు, ఆంజనేయులు, ఏరియా కోఆర్డి నేటర్ మధుసూధన్ రావు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న డ్వామా పీడీ మురళీధర్‌రావు



హాజరైన సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు

మినీ లోకం



మీ పార్టీకే ఓటేశాం..
సాక్ష్యంగా ఒక సెల్ఫీ కూడా
తీసుకుంటాం సార్!

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

గురుకుల విద్యాలయాల సంస్థ ఏజీవో వసంతరావు

ఏన్కూరు: వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించామని గురుకుల విద్యాలయాల సంస్థ అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ జీవీ.వసంతరావు అన్నారు. మంగళవారం ఆయన ఏన్కూరులోని బాలుర గురుకుల విద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థుల నోట్‌పుస్తకాలను పరిశీలించి సిలబస్ ఎంతవరకు అయిందో తెలుసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులకు సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయుడితో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, పదోతరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించటమే లక్ష్యమన్నారు. కీసర గుట్ట, వికారాబాద్, సిద్ధిపేట, రామన్నపేట, వైరా, బాలానగర్ గురుకుల విద్యాలయాలను కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేశామన్నారు. మిగతావాటిని వచ్చే ఏడాది నుంచి అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ఈ ఆరు కళాశాలల్లో సైన్స్ గ్రూపుల్లో ప్రవేశాలు కల్పించామన్నారు. గురుకుల వి ద్యాలయాల్లో పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థులకు పరీక్షలు ని ర్వహించి కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తామని తద్వారా విద్యార్థుల ప్రతిభ బయటపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జితేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నోట్‌పుస్తకాలను పరిశీలిస్తున్న ఏజీవో

మాటలేతప్ప చేతల్లేవ్..

● టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మలు భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం: రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం మాటలతో కాలం గడపడమే తప్ప చేతల్లో ఏమీలేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఎర్రుపాలెంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని మూడేళ్లయినా ఇప్పటి వరకూ నేరవేర్చని ఆసమర్థత ప్రభుత్వం టీఆర్‌ఎస్ అని విమర్శించారు. ఎస్సీ కార్పోరేషన్ రుణాల యూనిట్లు తగ్గించడం రెండు సంవత్సరాల నుంచి బీసీ రుణాలను మంజూరు చేయకపోవడంతో యువత అప్పుల పాలైనారని తెలిపారు. గతంలో జీఎస్టీని సమర్థించిన ముఖ్యమంత్రి ఇప్పుడు వ్యతిరేకిం చడం యన పరిపాలనకు అద్దం పడుతోందన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించలేక, నకిలీలను అరికట్టడంలో విఫలమై రైతులను అన్నిరకాలుగా నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్‌దేనని భట్టి విమర్శించారు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, నీళ్లు, నిధులు, ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని భట్టి ప్రశ్నించారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితులపట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తోందని అందుకు నిదర్శనమే నేరెళ్ల ఘటనఅని భట్టి పేర్కొన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వంలో రాష్టంలోని అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, రైతులు, యువత, దళితులు టీఆర్‌ఎస్‌ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. 2019లో జరగే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఈసందర్భంగా భట్టి దీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గోన్నారు.



విలేకరులతో మట్లాడుతున్న భట్టి

కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీచేయాలి: రజక సేవాసంఘం

తల్లాడ: రజక వృత్తిదారులకు సంక్షేమ పథకాలు దృష్ట్యా కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాలను వెంటనే జారీచేయాలని తల్లాడ తహసీల్దార్ జి.శిరీషకు తెలంగాణ రజక సేవాసంఘం మండల నాయకులు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకొనేందుకు గడువు సమీపిస్తున్న దృష్ట్యా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకోసం దరఖాస్తు చేసుకున్నవారందరికీ వెంటనే పత్రాలు జారీచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రజకసేవాసంఘం మండల కమిటీ అధ్యక్షుడు తాళ్లూరి దర్గయ్య, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

గంగారంలో ముమ్మరంగా సాగుతున్న పారిశుధ్య పనులు


గంగారంలో పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న దృశ్యం

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి మండలం గంగారం గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారు. వారంరోజులుగా గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను మంగళవారం సర్పంచి కోటమర్తి రమేష్, పంచాయతీ అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సైడ్ డ్రైయిన్‌లో పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగిస్తున్నామన్నారు.

హమాలీ కార్మికుల ప్రదర్శన


హమాలీ కార్మికుల ప్రదర్శన

కల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకోసం సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని, డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ కల్లూరులో హమాలీ కార్మికులు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకన్న మాట్లాడారు. అనంతరం హమాలీల సమస్యలపై తహసీల్దార్ డి.నాగుబాయికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు వి.సత్యం, ఎం.సీతారాములు, గండికోట కృష్ణ, పి.సూరయ్య, కె.పుల్లారావు, కృష్ణ వెంకటేష్ పాల్గొన్నారు.

తుమ్మల కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు

సత్తుపల్లి రూరల్: రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్వరగా కోలుకోవాలని మంగళవారం నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సత్తుపల్లి పట్టణంలోని చర్చిలో ఎన్‌సీసీ మండల పాస్టర్స్ ఫెలోషిప్స్ అధ్యక్షుడు జయరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 50 మంది పాస్టర్ల చేత తుమ్మల ఆరోగ్యం కుదుటపడి మా మూలు స్థితికి రావాలని ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనలు చేసిన వారిలో కరుణాకర్, శాంసన్, యాకోబ్, కేదేశ్వరరావు, ప్రభాకర్, స్వరూపరాజ్, మ్యాథ్యూస్, సుందర్‌రావు, సుధాకర్, దేవసహాయం, ప్రకాష్‌రాజ్ పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీని రెండునెలలైనా పట్టించుకోని అధికారులు


ఖాన్‌ఖాన్ పేటలో పైప్‌లైన్ లీకై వరద నీరు పారుతున్న దృశ్యం

కలూరు: కల్లూరు పంచాయతీ పరిధిలోని ఖాన్‌ఖాన్ పేట గ్రామంలో రాష్ట్రీయ ప్రధాన రహదారి పక్కన ఆర్‌డబ్ల్యూఎస్ పైప్‌లైన్ లీకై రెండునెలలైనా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని సర్పంచి భరోతు సుజాత, ఉపసర్పంచి బొలగాని తిరుపతిరావు ఆరోపించారు. తక్షణమే అధికారుల స్పందించి పైప్‌లైన్ లీకేజీని అరికట్టాలని కోరుతున్నారు. ఈకార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు భరోతు రాము పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలి

● హరితహారంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్


చెరుకుపల్లిలో మొక్క నాటుతున్న పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

సత్తుపల్లి రూరల్: పర్యావరణ సమతుల్యత కాపాడటంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ పిలుపునిచ్చారు. సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోని అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన హరితహారం కార్యక్రమంలో కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, గంగారం 15వ బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాష్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో సునిల్‌కుమార్‌హెరామత్, ఎఫ్‌డీవో సతీష్‌కుమార్, కల్లూరు ఏసీపీ బల్లా రజేష్, సీఐలు రాజేంద్రప్రసాద్, రమేష్, ఎఫ్‌ఆర్వో వెంకటేశ్వర్లు, అటవీశాఖ, బెటాలియన్ సిబ్బంది, జేవీఆర్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

తగ్గిన ధరలకే ఎరువులను విక్రయించాలి


తల్లాడలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

తల్లాడ: జీఎస్టీ అమలు జరిగిన అనంతరం తగ్గిన ధరలకే ఎరువుల విక్రయాలు జరపాలని వ్యవసాయశాఖ ప్రత్యేక తనిఖీ అధికారి, మధిర ఏడీఏ వి.బాబూరావు, సత్తుపల్లి ఏడీఏ యు.నర్సింహారావు ఆదేశించారు. మంగళవారం తల్లాడ మండలంలోని ఎరువుల దుకాణాలను వారు తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఆర్‌పీ ధరలకు మాత్రమే ఎరువులు విక్రయించాలని, జిల్లాలోని హోల్‌సేల్ వ్యాపారుల నుంచి మాత్రమే ఎరువులు కొనుగోలు చేసి రైతులకు అమ్మకాలు జరపాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శీలం చంద్రశేఖర్‌రెడ్డి, మండల టాస్క్‌ఫోర్స్ అధికారులైన ఎస్‌ఐ మేడా ప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ కృష్ణారెడ్డి, కానిస్టేబుల్ బాబు, ఏఈవో నాగూల్‌మీరా, ఎరువుల దుకాణదారులు నంబూరి మోహన్‌రావు, దగ్గుల నారాయణరెడ్డి, వెచ్చా సుధాకర్ పాల్గొన్నారు.

ఆర్చరీ క్రీడాకారుడికి చేయూత

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి పట్టణంలోని స్థానిక జేవీఆర్ డిగ్రీ కళాశాలలో బీకాం చదువుతున్న ఆర్చరీ క్రీడాకారుడు లక్ష్మణ్‌కు ఆర్థిక సహాయంచేశారు. ఆర్చరీ క్రీడలో ఆరుసార్లు జాతీయ స్థాయిలో పాల్గొని పతకాలు సాధించాడు. ఆర్చరీ టార్గెట్ కిట్ కొనుగోలు చేసేందుకు జీడబ్ల్యూటీపీ సంస్థకు చెందిన వారు మంగళవారం రూ.2వేలను అందజేశారు. ఈకార్యక్రమంలో జేవీఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరసింహారావు, అధ్యాపకలు సుమలత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'మదర్ థెరిస్సాకు ఎంటెక్ కోర్సుకు అనుమతి'

సత్తుపల్లి: మదర్ థెరిస్సా ఇంజనీరింగర్ కళాశాలకు ఈ విద్యాసం వత్సరం ఎంటెక్ కోర్సులకు జేఎన్‌టీయూహెచ్ అనుమతి ఇచ్చినట్టు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ తలసాని సాంబశివరావు మంగళవారం తెలిపారు. ఎంటెక్‌లో సీఎస్‌ఈ, ఈఈఈ, పవర్ అండ్ ఎలక్ట్రిక్ డ్రైవ్ కోర్సులకు అనుమతి లభించిందని ఈ సందర్భంగా వివరించారు.

11న సామూహిక లక్ష కుంకుమార్చనలు

సత్తుపల్లి రూరల్: శ్రావణమాసం సందర్భంగా సత్తుపల్లిపట్టణశివార్లలోని శ్రీలలిత, శ్రీగాయత్రి సహిత శ్రీ జ్ఞానసరస్వతీదేవి ఆలయంలో 11న మూడవ శుక్రవారంనాడు సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. మంగళవారం ఆలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 11న ఉదయం 10గంటలకు లలితసహస్ర నామముతో సామూహిక లక్ష కుంకుమార్చన, మహామంత్రపుష్పం, గణపతిపూజ, హోమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

సినిమాలు

సత్తుపల్లి

● శ్రీనివాస	గౌతమ్‌నంద
● శ్రీబాలాజీ	ఫిదా
● సాయి బాలాజీ	నక్షత్రం
శ్రీకృష్ణ	గ్రీన్‌కార్డ్

టీజేవైఎఫ్ యూత్ నియోజకవర్గ కన్వీనర్‌గా కనకం

సత్తుపల్లి రూరల్: తెలంగాణ జాగృతి యూత్ ఫెడరేషన్(టీజేవైఎఫ్) సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్‌గా కనకం గౌతమ్‌ను నియమిస్తున్నట్టు ఆసంస్థ యూత్ జిల్లా కన్వీనర్ వనెం నాగేంద్ర తెలిపారు. మంగళవారం గౌతమ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ తెలంగాణ యువత సర్వతోము ఖాభివృద్ధికి కృషిచేస్తానన్నారు. కన్వీనర్‌గా ఎన్నికైన గౌతమ్‌ను జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంటి సుందర్, అమరణ శ్రీను, నియోజకవర్గ కన్వీనర్ వన్నెంరెడ్డి సాగర్, విద్యార్థి కన్వీనర్ శేఖర్, నాగేశ్వరరావు అభినందించారు.

మెడిసిన్‌లో సీటు సాధించిన గిరిజన విద్యార్థిని


గీతాంజలి

కల్లూరు: కల్లూరు మండలంలోని చంద్యాతాండా గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన గరిజన విద్యార్థిని నూనావత్ గీతాంజలి మెడిసిన్‌లో సీటు సాధించింది. ఈఏడాది జరిగిన నీట్ పరీక్షలో 62.565 ఆలిండియా ర్యాంక్ సాధించింది. దీంతో గింతాంజలి ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా రంగరాయ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. తెలుగు రాష్ట్రాల్లో ప్రకటించిన మెడిసిన్ ఫలితాల్లో ఏపీ, తెలంగాణల్లో ప్రవేశ పరీక్ష రాయగా ఏపీలో 5135 ,తెలంగాణలో 4209 ర్యాంకు సాధించింది. దీంతో తెలంగాణలో నార్కెట్‌పల్లిలోని కామినేని మెడికల్ కాలేజ్‌లో మెడిసిన్ సీటు సాధించింది. సోమవారం రాత్రి ఏపీలో ప్రకటించిన మెడిసన్ ఫలితాల్లో గీతాంజలి రంగరాయ కాలేజీలలో సీటు పొందింది. విద్యార్థినిది నిరుపేద గిరిజన కుటుంబం. తండ్రి నూనావత్ నాగులు, తల్లి దేవి వ్యవసాయంతో పాటుగా కూలీనాలి చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వారిద్దరి సంతానంలో పెద్దవాడైన వెంకటేష్ ఉత్తరప్రదేశ్‌లోని బెనారస్ హిందూ యూనివర్సిటీ ఈ ఏడాది ఐఐటీ పూర్తిచేశాడు. చంద్యాతాండా గ్రామంలో నిరుపేద గిరిజన కుటుంబంనుంచి వారిద్దరూ ఉన్నత చదువులు చదవడం పట్ల ఆగ్రామస్థులు అభినందించారు. కల్లూరు పట్టణ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు బానోత్ కృష్ణ తదితర గిరిజన నాయకులు మెడిసన్ సీటు సాధించిన బాలికను అభినందించారు.

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

శ్రీకవితలో కెరీర్ డెవలప్‌మెంట్‌పై వర్క్‌షాపు

కారేపల్లి: స్థానిక శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు పరిజ్ఞానం పెంపొందించేందుకు కెరీర్ డెవలప్‌మెంట్, పర్సనాలటీ డెవలప్‌మెంట్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.ప్రకాశం అన్నారు. మంగళవారం కళాశాలలో ఇంజనీరింగ్, డిప్లొమా మొదటిసంవత్సరం విద్యార్థినీ విద్యార్థులకు రెండురోజులు పాటు జరగనున్న వర్క్‌షాపును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థికి ముందు క్రమశిక్షణ అవసరమన్నారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన కంపెనీ ప్రతినిధులు వరణ్‌పార్కర్, ప్రవీణ్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. బుధవారం జరిగే కార్యక్రమంలో

● పరిజ్ఞానం పెంపుకోసమే ఇలాంటి కార్యక్రమాలు: ప్రిన్సిపాల్




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం, హాజరైన విద్యార్థులు

వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమం లో వైస్‌ప్రిన్సిపాల్ జాన్‌బాబు, డైరక్టర్ ఎన్.రామారావు, ఏవో జాలాది భద్రయ్య, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వీరభద్రస్వామి పాల్గొన్నారు.

శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ కె.ప్రకాశం మంగళవారం నియమితులయ్యారు.

వీఆర్‌వోల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న వీఆర్‌వోల సంక్షేమ సంఘం నాయకులు


తల్లాడ: వీఆర్‌వోల న్యాయమైన దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తల్లాడ తహసీల్దార్ జి.శిరీషకు వినతిపత్రం సమర్పించారు. వీఆర్‌వో కార్యాలయ భవనాల నిర్మాణం చేపట్టి ఫర్నిచర్, స్టేషనరీ సమకూర్చాలని, వీఆర్‌వోలకు డిజిటల్ లాగిన్ ఇవ్వాలని, సమగ్ర భూసర్వే నిర్వహించి రెవెన్యూ రికార్డులను ఆధునికీకరించాలని, ప్రతి మూడువేల జనాభాకు ఒక రెవెన్యూ గ్రామాన్ని ఏర్పాటుచేసి వీఆర్‌వోను నియమించాలని, మహిళా వీఆర్‌వోల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వృత్తిపరమైన అవగాహన కల్పించేందుకు జిల్లా కేంద్రంలో రెవెన్యూ అకాడమీ, సర్వే శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని, వీఆర్‌వోలందరికి ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోల సంక్షేమ సంఘం తల్లాడ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జె.నర్సింహారావు, ఎల్.శ్రీను, ఎం.నాగేశ్వరరావు, ఆర్.మోహన్‌రావు, ఏ.వెంకటేశ్వరరావు, షేక్.పకీర్‌సాహెబ్, ఆర్.వెంకన్న, విజయ్ పాల్గొన్నారు.

వైరాలో: గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో మండలంలోని వీఆర్‌వోలు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆతర్వాత తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కోట రవికుమార్‌కు సమర్పించారు. కార్యక్రమంలో వైరా మండల వీఆర్‌వోల సంఘం అధ్యక్షుడు మీనుగు రవి, ఉపాధ్యక్షుడు షేక్.బాషా, ప్రధాన కార్యదర్శి పఠాన్ మహబూబీ, కోశాధికారి సోడెం రోశయ్య పాల్గొన్నారు.

ఇంటికొక ఉద్యోగం కల్పించాలి: డీవైఎఫ్ఐ

తల్లాడ: ఎన్నికల ముందు ఇంటికొక ఉద్యోగాన్ని కల్పిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని అమలుచేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్ డిమాండ్‌చేశారు. మంగళవారం తల్లాడలో షేక్.మస్తాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఇంటికొక ఉద్యోగాన్ని అమలుచేయాలని, మెగా డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పదోతేదీన ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగే టీమాస్‌ఫోరం సదస్సుకు యువతీయువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. 17న జరిగే డీవైఎఫ్ఐ మండల మహాసభను కూడా జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు ఐనాల రామలింగేశ్వరరావు, మండల నాయకులు తమ్మిశెట్టి నర్సింహారావు, సత్తెనపల్లి నరేష్, మురళీ, అర్జున్, హన్మంతరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

జమలాపురంలో సంప్రోక్షణ పూజలు

హనుమాన్ చాలీసా పారయణం, సంప్రోక్షణ దృశ్యం

ఎర్రుపాలెం: శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఏడు గంటలకు చంద్రగ్రహణం సందర్భంగా మూసిన ఆలయ తలుపులు తెరిచి అర్చకులు సంప్రోక్షణ గావించారు. ఎనిమిది గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను దర్శనానికి అనుమతించారు. ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మామునూరు విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఎర్రుపాలెం: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మామునూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు నాగజ్యోతి, నవ్య నాగరాణి ఎంపికయ్యారు. మంగళవారం పాఠశాలలో జరిగిన అబినందన సభలో ఆరోతేదీన ఖమ్మంలో జరిగిన జిల్లాస్థాయి ఖోఖో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 17, 18, 19 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రమణారెడ్డి, యంపీటీసీ సభ్యురాలు శారమ్మ, శివయ్య, పీఈటీ సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు,

ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

ముదిగొండ: మండలపరిధిలోని కమలాపురంలోని ఓ తోటలో పేకాట ఆడుతున్నట్టు సమాచారం రావడంతో పోలీసులు దాడిచేశారు. వివరాలిలా ఉన్నాయి. కమలాపురానికి చెందిన గడ్డం శ్రీను, గంటల శ్రీను, షేక్ సోందు, షేక్ రఫీ, నరేష్‌రెడ్డి గ్రామశివారులోని ఓతోటలో పేకాటాడుతుండగా సమాచారం తెలుసుకున్న ఎస్ఐ లవణకుమార్ తమ సిబ్బందితో దాడిచేసి వారి నుంచి రూ.6200నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారిని అరెస్టు చేసినట్టుఎస్ఐ తెలిపారు.

'కుల ధ్రువీకరణ పత్రాలను వెంటనే ఇవ్వాలి'

బోనకల్: విశ్వబ్రహ్మణులకు వెంటనే కులధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని మంగళవారం ఆసంఘ నాయకులు తహసీల్దార్ జి.సుదర్శన్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ రుణాలకోసం కుల, ఆదాయ ధ్రువపత్రాలను సకాలంలో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రావుట్ల సత్యనారాయణ, పంతంగి శ్రీను, వజ్రాల సత్యనారాయణ పాల్గొన్నారు.

ముస్లిం కాలనీలో సేవాసమితి ఏర్పాటు

మధిర టౌన్: మధిరలోని ముస్లిం కాలనీలో స్థానిక యువకులు కృషి సామాజిక సేవాసమితిని మంగళవారం ఏర్పాటుచేశారు. ఈసమితి అధ్యక్షుడిగా బుడాన్‌జానీ, ప్రధాన కార్యదర్శిగా సుబాని, సహాయ కార్యదర్శిగా అహ్మద్, కోశాధికారిగా మహ్మద్ సుబాని, కార్యవర్గసభ్యులుగా రియాజుద్దీన్, రజీయాబేగాన్ని ఎన్నుకున్నారు.

లారీ, డీసీఎం ఢీ: డ్రైవర్‌కు గాయాలు

కొణిజర్ల: మండల పరిధిలోని తనికెళ్ల సమీపంలో సోమవారం అర్ధరాత్రి సుమారు 2గంటల సమయంలో లారీ, డీసీఎం ఢీకొన్న ఘటనలో డీసీఎం వ్యాన్ డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. వివరాలు.. హైదరాబాద్ నుంచి తణుకు వెళుతున్న డీసీఎం ఎదురుగావస్తున్న లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో డీసీఎం వ్యాన్ డ్రైవర్ ఆవుల ఐలయ్య(45) కు తీవ్రగాయాలయ్యాయి. సుమారు అరగంటపాటు క్యాబెన్‌లో ఇరుక్కుపోయి బయటకు రాలేక నరకయాతన పడ్డాడు. 108 సిబ్బంది, పోలీస్‌లు, స్థానికుల సహాయంతో బయటకు తీశారు. చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు.

అభివృద్ధిపై టీఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా?: కాంగ్రెస్

బోనకల్: అభివృద్ధిపై టీఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా అని కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు సవాల్ విసిరారు. బోనకల్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి భట్టి ఎంతో కృషిచేశారన్నారు. టీఆర్ఎస్ మూడు సంవత్సరాల పాలనలో మధిరలో జరిగిన అభివృద్ధి ఏమిటో వారు తెలపాలన్నారు.

అడవి బిడ్డల అరణ్యరోదన

● అభివృద్ధికి నోచని బాసారం కొత్తకాలనీ

● పక్కా ఇళ్లు లేవు, రోడ్డు, మరుగుదొడ్ల జాడేలేదు..





బాసారం గ్రామం, అధ్వానంగా ఉన్న రహదారులు, తడికలతో ఏర్పాటు చేసుకున్న స్నానాల గది

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బాసారం-కొమ్ముగూడెం మధ్య ఉన్న కొత్తకాలనీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. ఈ కాలనీలో 30 కుటుంబాలకు చెందిన 150 మంది గిరిజనులు నివశిస్తున్నారు. ఈకాలనీలో గిరిజనులు ఎనిమిదేళ్లుగా నివాసం ఉంటున్నారు. కాలనీలో అభివృద్ధిపనులు ఇంతవరకూ ఒక్కటి కూడా జరగలేదు. కాలనీలో పక్కా రహదారుల నిర్మాణం జరగలేదు. మట్టి రోడ్లు కాలి బాటను తలపిస్తున్నాయి. ఇక్కడి గిరిజనులకు కాలనీ ఇళ్ల ఊసే తెలియదు. గిరిజనులు పూరిపాకలు నిర్మించుకొని కాలం వెళ్లదీస్తున్నారు. కనీసం విద్యుత్ సౌకర్యం కూడాలేదు. సైడ్ డ్రెయిన్లు, అంతర్గత రహదారుల అభివృద్ధి జాడేలేదు. ప్రతిఒక్కరికీ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మిస్తామన్న మండలఅధికారులు మరిచిపోయారు. గిరిజన మహిళలు వెదురు, కందికట్టెలతో స్నానాలగదులు నిర్మించుకున్నారు. బహిర్భూమికి దూర ప్రాంతానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి బాసారం-కొమ్ముగూడెం మధ్య గిరిజన కాలనీలో అభివృద్ధి చేపట్లాలని కోరారు.

పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

బీజేపీ ఓబీసీ మోర్చా

ఏన్కూరు: జిల్లాలో బీజేపీ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మద్దిశెట్టి సామేలు కోరారు. మంగళవారం ఏన్కూరులో ఆపార్టీ మండలకమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని, లేనిపక్షంలో తామే ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. ఆపార్టీ మండల అధ్యక్షుడు కొవ్వూరి నాగేశ్వరరావు, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొదుమూరి రాజయ్య, రమేష్, కృష్ణ, శంకర్, నరేంద్ర, పుల్లయ్య పాల్గొన్నారు.

అక్రమార్కులపై పీడీయాక్టు

- రుణఅక్రమాల్లో మరో 11మంది అరెస్ట్
- ఇతర ప్రాంతాల నుంచీ ఫిర్యాదులు
- పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

సత్తుపల్లి: నకిలీ, ఫోర్జరీ పాస్‌పుస్తకాలతో రుణాలు పొందిన ఘటనలో ఇప్పటి వరకూ 20మందిని అరెస్టు చేశామని, మరో11 మందిని మంగళవారం అరెస్టు చేశామని ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ పేర్కొన్నారు. అక్రమార్కులందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మంగళవారం ఆయన సత్తుపల్లి పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐవోబీ, సిండికేట్, ఆంధ్రాబ్యాంకు, యూనియన్ బ్యాంకులతో పాటు ఎస్‌బీఐ (ఏడీబీ)లలో డాక్యుమెంట్లు పరిశీలన సందర్భంగా నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు వెలుగు చూశాయన్నారు. ఇప్పటి వరకూ మొత్తం 34 మంది నిందితులను గుర్తించామని, వీరిలో 31మందిని అరెస్టు చేసినట్లు చెప్పారు. దర్యాప్తు కొనసాగుతోందని, ఐవోబీకి సంబంధించి విజిలెన్స్ బృందం తమను సంప్రదించిందన్నారు. ఈ కేసులో వారి సహకారం కూడా తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇతర డివిజన్ల నుంచి ఈ తరహా అక్రమాలపై ఫిర్యాదులు అందుతున్నాయని, అక్కడా దర్యాప్తు చేస్తామని సీపీ చెప్పారు.





మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్‌తఫ్సీర్ ఇక్బాల్, స్వాధీనం చేసుకున్న నకిలీ పాస్‌పుస్తకాలు, స్టాంపులు

11 మంది అరెస్టు

ఈకేసులో మంగళవారం 11 మందిని అరెస్టుచేసినట్లు పోలీస్ కమిషనర్ చెప్పారు. దమ్మపేట మండలానికి చెందిన చిన్నంశెట్టి నగేష్ (ముష్టిబండ), ముదగొండ్ల రాజశేఖర్ (మందలపలి), బొబ్బిలి వెంగళరావు (ముష్టిబండ), బొబ్బిలి జగన్నాధం (ముష్టిబండ), ఎలికే హరిబాబు (వెంకటాద్రిగూడెం)అంకిత రామకృష్ణ (మల్కారం), మారుతి బుచ్చిబాబు (పట్వారీగూడెం), సత్తుపల్లి మండలానికి చెందిన ఎస్‌కే.రజాక్ (కాకర్లపల్లి), ఎస్‌కే.మున్వర్‌పాషా (సత్తుపల్లి), కనకం సుందరరావు (సత్తుపల్లి), పిన్నబోయిన కొండబాబు (సత్తుపల్లి) అరెస్టయిన వారిలో ఉన్నారు. వీరిపై 420, 465, 466, 468, 471, 472, 474, 476, 409, 120(బి)సెక్షన్ల కింది కేసు నమోదు చేశారు. వీరి నుంచి కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాప్, స్కానర్లు, జిరాక్స్ మిషన్, నకిలీ పాస్‌పుస్తకాలు, నకిలీ మీసేవా పహణీలు, ఖాళీ పహణీలు, స్టాంపులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రైతులను కూడా విచారిస్తాం

నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రుణాలు పొందిన రైతులందరినీ విచారిస్తామని సీపీ తఫ్సీర్ ఇక్బాల్ చెప్పారు. వారిని కేటగిరీల వారిగా విభజిస్తామని, అవసరమైతే వారిపై కూడా కేసులు పెడతామన్నారు. దళారులు, బ్యాంకర్ల మధ్య మోసపోయిన రైతులు ఎవరైనా ఉన్నారా అనేది కూడా తేలుస్తామన్నారు. ఒకటికి మించి బ్యాంకుల్లో ఉద్దేశ్యపూర్వకంగా రుణాలు పొందిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్దేశ్యపూర్వకంగా, అలవాటుగా నేరం చేసినట్లు స్పష్టమైతే రైతులు కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. బ్యాంకు విజిలెన్స్ సహకారం తీసుకొని ఈ రకంగా నేరాలకు పాల్పడిన రైతులను గుర్తిస్తామన్నారు.

పోలీసు అధికారులకు అభినందనలు

ప్రతిష్టాత్మకమైన ఈ కేసును సకాలంలో చేధించి నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేసిన పోలీసు అధికారులను సీపీ అభినందించారు. కల్లూరు ఏసీపీ బల్లా రాజేష్ పర్యవేక్షణలో సత్తుపల్లి, సత్తుపల్లి రూరల్ సీఐలు రాజేంద్ర ప్రసాద్, మడత రమేష్, ఎస్‌వోటి సీఐలు శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు, ఎస్ఐలు కరుణాకర్, వసంతకుమార్, వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. జిల్లాలో ఎస్‌వోటీ కూడా బాగా పని చేస్తోందన్నారు.


అక్రమార్కులపై ఉక్కుపాదం

పీడీ యాక్టు అమలుపై ముందే ప్రచురితమైన కథనం

అక్రమార్కులపై పీడీ యాక్టు

ముందే చెప్పిన 'ఆంధ్రజ్యోతి'

పంట రుణాలు తీసుకునేందుకు పలు బ్యాంకుల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై అధికారులు పీడీ యాక్టు పెట్టేందుకు రంగం సిద్ద చేసినట్లు 'ఆంధ్రజ్యోతి' ముందుగానే కథనం ప్రచురించింది. ఈ మేరకు ఖమ్మం పోలీస్ కమీషనర్ తఫ్సీర్ ఇక్బాల్ మంగళవారం సత్తుపల్లిలో విలేకరుల సమావేశంలో ప్రకటించారు. బ్యాంకు రుణ అక్రమార్కులకు సంబంధించి కొందరిని గుర్తించామని వారిపై పీడీయాక్టు పెట్టనున్నామని చెప్పారు. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతోందన్నారు. రుణ అక్రమార్కులపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, దీనిని సంబంధించిన కేసులో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించినట్లు, ఆదిశగా అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారని ఓ కథనం ప్రచురించింది. ఈనెల మూడో తేదీన 'ఉక్కుపాదం' శీర్షికన ఆంధ్రజ్యోతి సమగ్ర కథనం ప్రచురించిన విషయం విదితమే.

ప్రాణం తీసిన క్రమబద్ధీకరణ

- జాబితాలో పేరు లేకపోవటంతో ఓ కార్మికుడి మనస్తాపం
- కర్మాగారంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య
- కేటీపీఎస్ వద్ద ఉద్రిక్తత

కేటీపీఎస్(పాల్వంచ): కొత్తగూడెం థర్మల్ పవర్‌స్టేషన్ 5వదశ క్యామ్ డివిజన్‌లో సీనియర్ ఫిట్టర్‌గా పనిచేస్తున్న కేశబోయిన నాగేశ్వరరావు (40) ఆత్మహత్య చేసుకున్నారు. పాల్వంచ బొల్లోరిగూడేనికి చెందిన ఆయన పనిచేసే కేటీపీఎస్ డీఈ కార్యాలయంలోనే పురుగుమందు తాగటం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మంగళవారం విధులకు వెళ్లిన నాగేశ్వరరావును స్థానిక అధికారులు వచ్చేనెల నుంచి గేటు పాసులు రావని వేరేచోట పని చూసుకోవాల్సిందేనని చెప్పారని, దీనికి మనస్థాపం చెంది కర్మాగారం నుంచి బయటకు వెళ్లి పురుగుల మందు డబ్బాతో ప్లాంట్ లోపలకు వచ్చి తాగినట్లు తోటికార్మికులు చెబుతున్నారు. ఇది గమనించిన ఏఈ తోటి కార్మికుల సహాయంతో పాల్వంచ వైద్యశాలకు తీసుకువచ్చారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కొత్తగూడెం తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య యాకమ్మ,ముగ్గురు పిల్లలు ఉన్నారు. వివిధ పార్టీల నేతలు ప్రభుత్వానికి, కేటీపీఎస్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విలీన జాబితాలో పేర్లురాని వందలాది మంది కార్మికులు కేటీపీఎస్ వద్ద పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు


నాగేశ్వరరావు మృతదేహం

కేటీపీఎస్‌లో అగ్గిరాజేసిన విలీనం

రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 20వేలమంది కాంట్రాక్టు కార్మికులను సంస్థల్లో విలీనం చేసుకుంటూ పదిరోజుల క్రితం ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్‌స్టేషన్‌లో సుమారు 2,500మంది కాంట్రాక్టు కార్మికులు రెగ్యులర్ కావాల్సి ఉండగా 1500మందికి మాత్రమే జాబితాలో స్థానం దక్కింది. దీంతో కేటీపీఎస్ ఎదుట వందలాది మంది ఆందోళనలకు పూనుకున్నారు. అప్పట్లోనే ముగ్గురు కార్మికులు కిరోసిన్,పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఐదుగురు కార్మికులు సైలో ఎక్కి హల్‌చల్ చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. సీఎండీ సైతం కాంట్రాక్టు కార్మికుల పట్ల సానుకూల వైఖరితో ఉన్నారని నేతలు చెప్పడంతో వ్యవహారం సద్దుమణిగింది. గుంబనంగా ఉన్న వ్యవహారం మంగళవారం మారిపోయింది.


శవంతో కుటుంబ సభ్యుల ఆందోళన

యువకుడిపై గొడ్డలితో దాడి

పరిస్థితి విషమం


చికిత్స పొందుతున్న వినోద్

తిరుమలాయపాలెం: పాతకక్షల నేపథ్యంలో జరిగిన దాడిలో ఓ యువకుడి పరిస్థితి విషమంగా మారింది. గొడ్డలితో తలపై గాయపరటంతో ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈఘటన తిరుమలాయపాలెం మండలంలో మంగళవారం జరిగింది. తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కొమ్ము రాములు, కొమ్ముశంకర్ కుటుంబాల మధ్య పాత కక్షలున్నాయి. గతంలో వారు దాడులు చేసుకోవటంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మంగళవారం మధ్యాహ్నం రాజేష్, వినోద్ ఘర్షణపడ్డారు. సాయంత్రం మరోసారి గొడవ జరగటంతో రాజేష్ ఇంటిలో నుంచి గొడ్డలి తెచ్చి వినోద్‌పై దాడిచేశాడు. తల, నడుముపై గాయపరిచాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు రక్తపు మడుగులోఉన్న వినోద్‌ను మెరుగైన వైద్యంకోసం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితుడు పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

యువకుడి ఆత్మహత్య

ఇల్లెందుటౌన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు.ఇల్లెందు పోలీసుల కథనం ప్రకారం.. స్టేషన్‌బస్తీకి చెందిన సయ్యద్ వజీద్(16) ఇంటర్ చదువుతున్నాడు. కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఇల్లెందు సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీ: ఒకరి మృతి

ఖమ్మంరూరల్: కారు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన ఖమ్మం రూరల్ మండల పరిధిలో జరిగింది. తెల్దారుపల్లి గ్రామానికి చెందిన భూక్యా ఉపేందర్(35) తల్లంపాడు గ్రామంలోని చికెన్ షాపులో పని చేస్తుంటాడు. సోమవారం రాత్రి పని ముగించుకుని ఇంటికి వస్తున్నాడు. గ్రామంలోని స్టేజీ వద్ద కారు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. ఉపేందర్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

వైరా ఎంవీఐ సస్పెన్షన్

వైరా: ఖమ్మం జిల్లా వైరా మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ)బాదావత్ శంకర్‌నాయక్‌పై సస్పెన్షన్ వేటు పడింది. సత్తుపల్లి ఎంవీఐగా ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహించిన శంకర్‌నాయక్ అక్కడ మూడు లారీలు సిద్ధం కాకుండా రిజిస్ట్రేషన్ చేశారని రవాణాశాఖ రంగారెడ్డి జిల్లా డీటీసీ ప్రవీణ్‌రావ్ విచారణలో తేలటంతో ఈ చర్య తీసుకున్నారు. రాష్ట్రంలో వైరా ఎంవీఐతో పాటు చంద్రశేఖర్(ఖైరతాబాద్), షకీల్ అహ్మద్(బండ్లగూడ), సురేష్‌రెడ్డి(ఉప్పల్), ప్రవీణ్‌కుమార్‌రెడ్డి(వికారాబాద్) సస్పెండైన వారిలో ఉన్నారు. నిబంధనలకు విరుద్ధంగా 36వాహనాలకు అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేశారనే ఫిర్యాదుతో వీరు సస్పెండయ్యారు. 15వాహనాలు హైదరాబాద్‌లో ఉండగా 21వాహనాలు విజయవాడలో ఉన్నాయి. వంటగ్యాస్ సిలీండర్లను రవాణా చేసే కాంట్రాక్టును దక్కించుకొనేందుకు కాంట్రాక్టర్లు వాహనాల బాడీబిల్డింగ్ పనులు పూర్తి కాకపోయినా పూర్తయినట్లు నివేదికలో పేర్కొని రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేసినట్లు విచారణలో తేలింది. టెండర్ దాఖలు చేయాలంటే వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్(ఆర్‌సీ) దరఖాస్తులో జతచేయాలి. కాంట్రాక్టర్లు లారీలను కొనుగోలు చేసినప్పటికీ రవాణా చేసేందుకు వీలుగా నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అందు కోసం కొన్ని వాహనాలను విజయవాడ ఆటోనగర్‌లో, మరికొన్నింటిని హైదరాబాద్‌లో అప్పగించారు. అయితే విజయవాడ ఆటోనగర్‌లో ఉన్న మూడు లారీలకు వైరా ఎంవీఐ శంకర్‌నాయక్ సత్తుపల్లి ఇన్‌చార్జి ఎంవీఐ హోదాలో రిజిస్ట్రేషన్ చేశారు. దాంతో వంట గ్యాస్ రవాణా కాంట్రాక్టు దక్కని కాంట్రాక్టర్ పైన పేర్కొన్న ఐదుగురు ఎంవీఐలపై ఫిర్యాదు చేశారు. విచారణ నివేదిక ఆధారంగా శంకర్ నాయక్‌సహా ఐదుగురు ఎంవీఐలను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది.


శంకర్‌నాయక్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	00

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855

ఈవో రమణమూర్తి: 94910 00705

ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300


- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	13
వందగదుల సదనం	62	38
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	14
సౌమిత్రి సదనం	30	21

సంప్రదించండి..

దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

● భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	4,450	4,750	5,075
మిర్చి	2,000	3,600	5,000
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	3,500	3,800	4,050
పెసలు	3,300	3,800	4,326
మొక్కజొన్న	-	-	-
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్



ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	26	29
కొత్తగూడెం	25	31

మళ్లీ భక్తులకు అందుబాటులో కల్యాణ లడ్డూ

ఇకపై నిత్య సేవకులు సంప్రదాయ దుస్తుల్లోనే ● ఆంధ్రజ్యోతి కథనాలకు స్పందించిన ఈవో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో కల్యాణ లడ్డూ భక్తులకు లభించని విషయం, స్వామి వారి నిత్య సేవల్లో సేవకులు సంప్రదాయ దుస్తుల్లో లేకపోవడంపై 'ఆంధ్రజ్యోతి' లో దూకుడు, శంకు, చక్రం, ఛత్రం, కాగడాలను పట్టేవారేరి? అనే శీర్షికన కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. ఈ కథనాలపై భద్రాద్రి దేవస్థానం ఈవో కె. ప్రభాకర శ్రీనివాస్ స్పందించారు. కల్యాణ లడ్డూ మళ్లీ భక్తులకు లభించేందుకు రంగం సిద్ధమవుతోంది. కల్యాణ లడ్డూ విక్రయించడం ద్వారా ఆర్థిక భారం పడుతోందనే కారణంతో వాటి విక్రయాలను ఈవో నిలిపివేశారు. అయితే 'ఆంధ్రజ్యోతి'లో కథనం వెలువడటంతో పాటు భక్తుల నుంచి కల్యాణ లడ్డూను విక్రయించాలని వస్తున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని త్వరలో కల్యాణ లడ్డూ విక్రయాలను పునః ప్రారంభిస్తామని ఈవో పేర్కొన్నారు. దేవస్థానానికి ఆర్థిక భారం లేకుండా ఎంత మేరకు ధర పెంచాలో త్వరలోనిర్ణయం తీసుకోనున్నారు. కాగా రామాలయంలో ప్రతినిత్యం సేవలకు శ్రీ సీతారామచంద్రస్వామిని శంఖం, చక్రం, ఛత్రం, కాగడాలను పట్టేందుకు పూర్తిస్థాయిలో సంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు తీసుకుంటామని ఈవో పేర్కొన్నారు.



'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం

మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లు ప్రారంభం

ఖమ్మం స్పోర్ట్స్: మూడు రోజుల సెలవుల అనంతరం మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. మార్కెట్‌కు రైతులు సుమారు మూడువేల మిర్చి బస్తాలను, రెండువేల పత్తి బస్తాలను అమ్మకానికి తీసుకొచ్చారు. మిర్చి ధర క్వింటాలుకు గరిష్టంగా రూ. ఐదువేలు నిర్ణయించగా కనిష్ఠంగా రూ. 3600, రెండువేలుగా నిర్ణయించారు. తాలు మిర్చి ధర క్వింటాలుకు గరిష్ఠంగా రూ.1500లు నిర్ణయించగా కనిష్ఠంగా రూ.వెయ్యి నుంచి 1200లకు కొనుగోలు చేశారు. పత్తి గరిష్ఠంగా క్వింటాలుకు రూ.5075లు నిర్ణయించగా కనిష్ఠంగా రూ. 4450 నుంచి రూ. 4,750లకు కొనుగోలు చేశారు. పెసలు గరిష్ఠంగా క్వింటాలుకు రూ.3300ల నుంచి రూ.3800 లకు కొనుగోలు చేశారు. కందులు క్వింటాలు గరిష్ఠంగా రూ.4050గా నిర్ణయించగా కనిష్ఠంగా రూ. 3500 నుంచి రూ. 3800 లకు నిర్ణయించారు.



మార్కెట్‌కు వచ్చిన మిర్చి బస్తాలు

ఏసీ మిర్చి ధర రూ.8100

కోల్డ్‌స్టోరేజీలతో రైతులు నిల్వ చేసుకున్న మిర్చిధర మంగళవారం మార్కెట్ కమిటీ క్వింటాలు రూ.8100లుగా నిర్ణయించారు. ధర క్రమేణా పెరుగుతుండటంతో రైతులు తమ ఏసీ మిర్చి పంటను అమ్మకానికి మొగ్గు చూపుతున్నారు. కొనుగోళ్లను మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, మార్కెట్ సెక్రటరీ రత్నం, సంతోష్‌కుమార్ పర్యవేక్షించారు.

పామాయిల్ సాగుతో స్థిరమైన ఆదాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యాన అధికారి మరియన్న

దమ్మపేట: పామాయిల్ సాగుతో స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యావనాధికారి మరియన్న అన్నారు. దమ్మపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం గిరిజనులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాల ప్రభావంలేని పంట పామాయిల్ అన్నారు. నాటిన మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటల సాగుతో ఆదాయం పొందవచ్చన్నారు. ఐదో సంవత్సరం నుంచి పామాయిల్ పండ్ల గెలల ఆదాయం ప్రారంభం అవుతుందన్నారు. సేంద్రియ పద్దతిలో సాగు చేస్తే ఎకరానికి రూ.50వేల నుంచి 70వేల వరకు స్థిరమైన ఆదాయం పొందవచ్చన్నారు. పంట సాగుకు గిరిజనులకు ప్రభుత్వం ఉపాదిహామీ పథకంలో రాయతీలు అందిస్తుందన్నారు. ఐదెకరాల లోపు భూమి ఉన్న సన్న చిన్నకారు రైతులకు ఉచితంగా మొక్కలు, మిగతా ఖర్చులకు ఎకరానికి మూడు సంవత్సరాలకు రూ.51వేలు అందచేస్తామన్నారు. ఇతర పెద్ద రైతులకు హెక్టారులో పామాయిల్ మొక్కలు నాటుకుంటే రూ.12వేలు మొక్కలపైనా, రూ.ఐదువేలు ఎరువుల పైనా రాయతీని ఉద్యానవన శాఖ ద్వారా అందచేస్తామన్నారు. పామాయిల్ సాగు లాభసాటి అన్న విషయం దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లోని రైతుల జీవన శైలిని పరిశీలిస్తే అర్థం అవుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ భద్రకాళి, ఎంపీడీఓ నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

పదాలు కనుక్కోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్



టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!





అతి పెద్ద టొమాటో ఫైట్

బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె ది డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.



సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహా' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హా' అంటే ఐదు అని అర్థం. హాహాహా అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

'వెనకబడిన' రుణాలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం)

నిరుద్యోగ బీసీ యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు రుణాలను ఇవ్వాలనే ప్రభుత్వ ఆశయం ఆచరణలో విఫలమవుతోంది. సర్కార్ ఇచ్చే రుణాలతో ఉపాధి పొంది బతకొచ్చని భావించిన నిరుద్యోగులకు నిరాశే మిగులుతోంది. అప్పులు తెచ్చి రుణం కోసం డిపాజిట్ చేసిన డబ్బులకు వడ్డీ పెరుగుతుండగా రెండేళ్లు గడిచినా ఇప్పటి వరకు రుణాలు ఇవ్వకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దరఖాస్తు చేసుకున్న వారు అధికంగా ఉండడంతో లాటరీ తీసి లబ్ధిదారులను ఎంపిక చేశారు. లాటరీలో ఎంపికైన లబ్ధిదారులందరూ బంపర్ డ్రా తగిలినట్టు ఆనంద పడ్డారు. కానీ వారి ఆనందాన్ని ప్రభుత్వ నిర్లక్ష్యం నీరుగార్చేస్తుంది. ఇప్పటికీ రుణాలు అందకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లబ్ధిదారులుగా ఎంపికైన వెంటనే రుణం కోసం బ్యాంక్‌ల షరతు మేరకు డిపాజిట్ చేసిన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందకపోగా తీసుకొచ్చిన అప్పునకు వడ్డీలు కట్టలేక నరయాతన అనుభవిస్తున్నారు. సుమారు 20నెలలుగా తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ, ఎప్పుడు రుణాలిస్తారని మండల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కార్యాలయాల చూట్టూ తిరగడం వల్ల కూలీ కూడా పోతుండడంతో వారు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి.

పెరుగుతున్న వడ్డీలు..

బీసీ కార్పొరేషన్ రుణాల కోసం ఎంపికైన లబ్ధిదారులకు 80శాతం బీసీ కార్పొరేషన్ సబ్సిడీ ఇవ్వనుండగా, 20శాతం బ్యాంకులు రుణంగా చెల్లిస్తాయి. అయితే 20శాతం రుణాలు ఇవ్వాలంటే అంతే మొత్తంలో తమ బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తేనే ఇస్తామని బ్యాంక్‌లు షరతులు విధించడంతో అందరూ అప్పులు చేసి డిపాజిట్లు చేశారు. డిపాజిట్లు చేసి దాదాపు 20నెలలు గడిచినప్పటికీ రుణాల ఇవ్వకపోవడంతో వడ్డీలు చెల్లించలేక నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. ప్రభుత్వం రుణాలు ఇస్తే ఆ రుణాలతో కిరాణ దుకాణం, టెంట్‌హౌజ్, ఆటో, కారు, డైరీ ఫాం వంటివి పెట్టుకొని ఉపాధి పొందవచ్చని ఆశించిన వందలాది మంది యువకులకు నిరాశే మిగులుతోంది. రాజీవ్ అభ్యుదయ యోజన (రే) కింద బీసీ కార్పొరేషన్ 2015-16 సంవత్సరానికి సంబంధించి చివరి సారిగా రుణమేళా నిర్వహించింది. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ రుణ మేళాలో 6543 మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. యూనిట్లకు మించి దరఖాస్తులు రావటంతో లాటరీ పద్ధతిన లబ్ధిదారులను ఎంపిక చేశారు. మొత్తం 690మందిని రుణాలకు అర్హులుగా ఎంపిక చేయగా వారిలో 166మందికి మాత్రమే రుణాలు అందజేశారు. మిగిలిన వారికి 20నెలలుగా ఎదురు చూపులే మిగిలాయి. రుణాలు తమ ఖాతాల్లో ఎపుడు జమ చేస్తారని ప్రశ్నిస్తున్నా అధికారుల నుంచి సరైన సమాధానం రావడం లేదు. ప్రభుత్వం స్పందించి వెంటనే రుణాలను ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

గుడుంబా నిరోధం విషయంలోనూ..

గ్రామాల్లో విచ్చల విడిగా మారిన గుడుంబా తయారీని అరికట్టేందుకు తయారీదారులకు రూ.2లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించగా జిల్లా వ్యాప్తంగా వెయ్యిమంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 144 మందిని అర్హులుగా ప్రకటించారు. కానీ 72మందికి మాత్రమే రూ.2 లక్షల చొప్పున పంపిణీ చేసి అధికారులు మిగతా వారి విషయం మరిచారు.

ఎంబీసీ ప్రాతిపదికగా ఎంపిక చేసేందుకు..

బీసీ కార్పొరేషన్ లబ్ధిదారులను మోస్ట్ బ్యాక్ వర్డ్ (ఎంబీసీ) ప్రాతిపదికన గుర్తించి రుణాలు అందిస్తామన్న నెపంతో ప్రభుత్వం రుణ మేళాలను వాయిదా వేస్తోందనే ఆరోపణలున్నాయి.

గొర్రెల రవాణాలో లబ్ధిదారులు జాగ్రత్తలు పాటించాలి

● చంద్రుపట్ల గ్రామాన్ని సందర్శించిన డీవీ అండ్ ఏహెచ్‌వో



గొర్రెలు పరిశీలిస్తున్న పశువైద్యాధికారి నర్సింహులు

కల్లూరు: మండలంలోని చంద్రుపట్లలో సబ్సిడీ గొర్రెల పథకం ద్వారా అందించిన గొర్రెలలో ముసలివి రవాణా సమయంలో మార్గమధ్యంలోనే మృతి చెందడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై 'నీరుగారుతున్న గొర్రెల పథకం' అనే శీర్షికతో మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారులు స్పందించారు. ఈ మేరకు డీవీ అండ్ ఏహెచ్‌వో టి.నర్సింహులు, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాసరెడ్డిలు మంగళవారం కల్లూరు మండలంలోని చంద్రుపట్ల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సబ్సిడీపై లబ్ధిదారులకు అందించిన గొర్రెలను పరిశీలించి గొర్రెల పెంపకం విషయంలో లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. గొర్రెలను సుదూర ప్రాంతాలనుంచి కొనుగోలు చేసుకొని లారీల్లో రవాణా చేసే విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. లారీల్లో గొర్రెలను రవాణా చేసేటప్పుడు లారీ టక్కు అడుగు భాగంలో గడ్డి పరచాలని, రవాణా సమయంలో జీవాలు నిద్రపోకుండా నిలబడి ఉండేలా చూసుకోవాలని సూచించారు. లారీ ట్రక్కు లోపల గొర్రెలు నిద్రపోవడంతో మందలో ఉన్న మిగిలిన గొర్రెలు తొక్కడం వల్ల మృతి చెందే అవకాశం ఉందని తెలిపారు. ఆరోగ్యకరమైన గొర్రెలు మాత్రమే లబ్ధిదారులకు అం దుతున్నాయని, ఏవైనా నాసిరకంగా ఉన్నట్లు అనుమానం వస్తే పశువైద్యాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. లారీల్లో గొర్రెల రవాణా సమయంలో పెంపకందారులు అందుబాటులో ఉండి వాటిని రక్షించుకోవాలన్నారు. ఈ సందర్భంగా సబ్సిడీ ద్వారా లబ్ధిదారులు పొందిన గొర్రెలను పరిశీలించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రూ. 6,500లకే నిర్మాణ సామగ్రి

సద్వినియోగం చేసుకోవాలి ● డీఆర్డీఏ పీడీ మురళీధర్‌రావు



మరుగుదొడ్డి నిర్మాణ సామగ్రిని పరిశీలిస్తున్న డీఆర్డీఏ పీడీ డీపీవో శ్రీనివాసరెడ్డి

ఖమ్మం కలెక్టరేట్: వ్యక్తిగత మరుగుదొడ్లను తక్కువ ఖర్చుతో పూర్తిచేసుకునేందుకు లబ్ధిదారులకు గ్రామాల వారీగా నిర్మాణ సామగ్రిని రూ.6500లకే పంపిణీ చేస్తున్నామని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ మురళీధర్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరెడ్డి కోరారు. మంగళవారం టీటీడీసీలో సమావేశం అనంతరం అక్కడ ప్రదర్శనకు ఉంచిన నిర్మాణ సామగ్రిని సర్పంచులు, గ్రామపంచాయతీ సెక్రటరీలతో కలిసి పీడీ మురళీధర్‌రావు, డీపీవో శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో నాణ్యమైన సామగ్రిని కేవలం రూ.6500లకే ఐకేపీ ద్వారా సరఫరా చేస్తున్నట్లు వివరించారు. దీనిపై అవగాహన పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలంటూ వారు సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ అధికారులు, పంపిణీదారులు సాయితేజ స్టీల్ కంపెనీ ప్రతినిధులు రాజేష్, రవి,అజిత్ పాల్గొన్నారు.

డా. ఏలూరి సునీతకు అంతర్జాతీయ గౌరవం



డా. సునీత

ఖమ్మం సాంస్కృతికం: ఖమ్మం నగరానికి చెందిన కల్చర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా సీ ఈ వో డా.ఏలూరి సునీతకు అ రుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. ఐక్యరాజ్య సమితి అం తర్జాతీయ న్యాయస్థానం అనుబం ధ సంస్థ అయిన అంతర్జాతీయ దౌత్య సంబంధాలు, శాంతి, మానవ హక్కుల కమిషన్ ఆమెను కౌన్సిల్ జనరల్ పబ్లిక్ హెల్త్ ఎఫైర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిం ది. అంతర్జాతీయ దౌత్య సంబంధాలు, శాంతి ఒప్పందాలు రూ పొందించి ప్రపంచ శాంతి పరిరక్షణకు 1961 నుంచి ఐక్యరాజ్యసమితి అను బంధంగా సంస్థ ప్రపంచ వ్యా ప్తంగా 67 దేశాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. డా. సునీత మాస్టర్స్ ఫిజియోథెరఫి స్పెషల్ ఎడ్యుకేటర్‌గా గుర్తింపు పొందారు. కల్చర్ బుక్ ఆఫ్ రికార్డ్ సీఈవోగా రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. కౌన్సిల్ జనరల్‌గా 30 సంవత్సరాలపాటు హెల్త్ టూరిజం, హెల్త్ ఎడ్యు కేషన్‌పై విధులు నిర్వహిస్తుం టారు. నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తంచే శారు.

అద్దె డిగ్రీలతో ఫార్మసీ దందా..

(ఆంధ్రజ్యోతి, ఖమ్మం)

జిల్లాలో నిర్వహిస్తున్న మెడికల్ దుకాణాల్లో అక్రమాల పరంపర కొనసాగుతోంది. జిల్లాలో నిర్వహిస్తున్న దుకాణాల్లో అధిక శాతం సర్టిఫికేట్లు లేకుండా సాగుతున్నాయి. షాపు ఏర్పాటు చేసే సమయంలో ఎవరో ఒకరి నుంచి సర్టిఫికెట్ కొనుగోలు చేస్తున్న దుకాణదారులు వారికి నెలనెలా డబ్బు చెల్లిస్తూ వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నట్లు సమచారం. జిల్లాలో నిర్వహిస్తున్న దుకాణాల్లో అధికశాతం సరైన పత్రాలు లేకుండా సాగుతున్నవేనన్న విమర్శలున్నాయి. ఇది బహిరంగ రహస్యమే అయినప్పటికీ అధికారులు మాత్రం మెడికల్ షాపుల్లో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడం లేదన్న విమర్శలు వినిపిసున్నాయి. ఎవరైనా అధికారులు మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించేందుకు ముందడుగు వేస్తే వారికి అప్పటికే అంతా ఒకేతాటిపై ఉన్న కొన్ని దుకాణాల యజమానులు ఆయా అధికారులు 'మామూళ్ల మందులు' వేసి పంపిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సర్టిఫికెట్ల కొనుగోలు ఇలా...

మెడికల్ షాపు నిర్వహించాలంటే బీఫార్మసీ, డీ ఫార్మసీ సర్టిఫికేట్ కావాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో అనేక మెడికల్ దుకాణాలు సర్టిఫికెట్లు లేకుండానే అనుమతి పొందుతున్నట్టు తెలుస్తోంది. పదో తరగతి, ఇంటర్మీడియట్ చదివి కొద్దోగొప్ప టాబ్లెట్ల పేర్లు చదవడం వచ్చినవారు, లేదా మెడికల్ డిస్ట్రిబ్యూటర్లలో పనిచేసిన అనుభవం ఉన్నవారు కూడా మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారంటే జిల్లాలో మెడికల్ వ్యాపారం ఏరీతిలో సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. కాగా మెడికల్ షాపు ఏర్పాటు చేయదలుచుకున్నవారు ముందుగా ఫార్మసీ సర్టిఫికెట్ కలిగి ఉండి ఇతర ఉద్యోగాలు చేస్తున్న వారిని సంప్రదిస్తున్నారు. వారి సర్టిఫికెట్‌తో మెడికల్‌షాపు నిర్వహణకు అనుమతులు పొందుతున్నారు. అనుమతి వచ్చిన అనంతరం సర్టిఫికెట్ ఉన్న వ్యక్తులు దుకాణాల్లో కనిపించరనే విమర్శలున్నాయి. సర్టిఫికెట్ ఇచ్చినందుకుగాను గుడ్‌విల్ కింద కొంత నగదు ఇవ్వడంతోపాటుగా ప్రతి నెల అద్దె రూపంలో సదరు వ్యక్తులకు నగదు చెల్లిస్తున్నట్టు సమాచారం. నెలకు రూ.5 నుంచి రూ.10వేల వరకు దుకాణాన్ని బట్టి సర్టిఫికెట్ ఇచ్చిన వ్యక్తులకందజేస్తున్నట్టు తెలుస్తోంది.

ప్రజల ప్రాణాలతో చలగాటం...

ఇప్పటికే ప్రిస్కిప్షన్ లేకుండా అమ్మకాలు సాగించకూడదన్న నిబంధనను తుంగలో తొక్కుతున్న కొందరు మెడికల్‌షాపుల నిర్వాహకులు ఇష్టానుసారంగా అమ్మకాలు సాగిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రిస్కిప్షన్ ఉంటే దాని ప్రకారం మందులు ఇస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కానీ ప్రిస్కిప్షన్ లేకుండా అమ్మకాలు సాగిస్తున్న నేపథ్యంలో అసలు ఏ రోగానికి ఏ మందు వేయాలో తెలియని వారు కూడా దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఆయా దుకాణానికి వచ్చిన వారికి ఇష్టారీతిన మందులు అమ్మకాలు జరపడంతో.. అ ది తెలియని వారు ఆయా మందులు వేసుకుని మరి కాస్త అనారోగ్యానికి గురవుతారు. డాక్టరు సలహా లేకుండా మందులు సర్టిఫికేటు పొందిన వారు సైతం ఆలోచిస్తుంటారు.

కానీ ఎలాంటి చదువు పరిజ్ఞానం లేకుండా మెడికల్ షాపులు నిర్వహిస్తున్న కొందరు యజమానులు మాత్రం రోగం చెప్పగానే తమకు నచ్చిన మందులు అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

అధికారులకు 'మామూళ్ల మందులు'..?

జిల్లాలోని మెడికల్ షాపులపై నిఘా కొరవడిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దుకాణాలను పర్యవేక్షించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న విమర్శలూ ఉన్నాయి. ప్రతి నెలా అనేక మెడికల్ షాపు నుంచి ముడుపులు అందుతున్నట్టు బహిరంగంగానే చర్చ సాగుతోంది. ఈ కారణంగానే మెడికల్ షాపుల తీరుపై పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న మెడికల్ షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గ్రానైట్ బయ్యర్స్ అసోసియేషన్

ఖమ్మం టౌన్: ఖమ్మం గ్రానైట్ బయ్యర్స్ నూతన అసోసియే షన్ మంగళవారం ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఖమ్మం గ్రానైట్ బయ్యర్ల, అసోసియేషన్ అధ్యక్షుడు కావేటి వేణు, ఉపాధ్యక్షుడు షేక్ జానీ, సురేష్, ప్రధాన కార్యదర్శి వెంపటి ఉపేందర్, సంయుక్త కార్యదర్శులు కిషన్, నవీన్, కోశాధికారి షేక్ జహీర్, ఈసీ సభ్యులు అప్జల్, ప్రే మ్‌కుమార్, రమేష్, నర్సింహారావు, హకీమ్, ఉప్పలరెడ్డి తదిత రులున్నారు.



గ్రానైట్ బయ్యర్స్ అసోసియేషన్ ఎమ్మెల్యేని కలిసిన దృశ్యం

టీమాస్ జిల్లా ఫోరం సదస్సును జయప్రదం చేయాలి

చింతకాని: ఖమ్మంలో నిర్వహించనున్న టీమాస్ జిల్లా ఫోరం సదస్సులను విజయవంతంచేయాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు సామినేని రామారావు కోరారు. మండలకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం ఆపార్టీ మండలకమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండలకార్యదర్శి మడుపల్లి గోపాల్‌రావు, వెంకటనర్సయ్య, బత్తుల శ్యాంసుందర్, ఆదినారాయణ పాల్గొన్నారు.

జ్వర పీడుతులను పరీక్షలు



రక్తనమూనాలు సేకరిస్తున్న దృశ్యం

చింతకాని: మండలపరిధిలోని నాగులవంచ గ్రామంలో జ్వర పీడుతులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ వి.సుబ్బారావు మంగళవారం వైద్యసేవ లందించారు. ఈసందర్భంగా గ్రామంలో సర్పంచ్ పడిశాల లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వేచేసి 34మంది రోగులనుంచి రక్తనమూనాలు స్వీకరించారు. మందులు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు ఆసరా ఇచ్చేది కాంగ్రెస్సే

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు భట్టి



కల్యాణ లక్ష్మి చెక్కులను అందిస్తున్న దృశ్యం, భట్టి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోలో చేరుతున్న దృశ్యం

ఎర్రుపాలెం: పేద, బడుగు వర్గాలకు ఆసరాగా ఉండేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక శాసనసభ్యుడు భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో కొత్తగా మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను 41 మంది లబ్ధి దారులకు అందించారు. ఈసందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడంలో పూర్తిగా విఫల మైందని విమర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ చావా అరుణ, జడ్పీటీసీ సభ్యుడు అంకశాల శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాస్, డీటీ అన్సారీ, ఆర్ఐ కోటిలింగాచారి మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కడియం శ్రీనివాసరావు బండారు నరసింహారావు, టౌన్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ బాషా పాల్గొన్నారు. ఎర్రుపాలెంలో మంగళ వారం పలు పార్టీల నుంచి సుమారు 60 కుటుంబాలు స్థానిక శాసనసభ్యుడు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో కాంగ్రెస్‌పార్టీ ఘనవిజయం సాధిస్తుందన్నారు. అనంతరం కేజీబీవీ పాఠ శాలను సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్వహణ పై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కడియం శ్రీనివాసరావు, బండారు నరసింహారావు, యన్నం వెంకటేశ్వర్‌రెడ్డి, అనుమోలు కృష్ణరావు, నర్సిరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ బాషా పాల్గొన్నారు.

పాఠశాలల్లో డిజిటల్ తరగతుల ప్రారంభం



తరగతులను ప్రారంభించిన దృశ్యం

మధిర రూరల్: మధిర మండలం మాటూరు ప్రాథమిక పాఠశాల, నాగవరప్పాడు యూపీఎస్‌లలో మంగళవారం డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఎంఈవో ప్రభాకర్ రిమోట్‌ను ఆన్‌చేసి ఈ తరగతులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న సాంకేతిక డిజిటల్ టీవీ క్లాసుల ద్వారా చాలా విషయాలు తెలుసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈరెండు గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్, గ్రామస్థుల సహకారంతో పాఠశాలలో డిజిటల్ టీవీలను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మేడిశెట్టి లీలావతి, చావలి రామరాజు, ఎంపీటీసీ రావూరి శివనాగకుమారి, తోక చిన్నపుల్లయ్య, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం బూసా కోటేశ్వరరావు, మాటూరు హెచ్‌ఎం రమేష్, నాగవరప్పాడు యూపీఎస్ హెచ్‌ఎం వాసిరెడ్డి విజయ, ఉపాధ్యాయులు ఇబ్రహీం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజావైద్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం: పీవైఎల్

మధిర టౌన్: ప్రజావైద్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పీవైఎల్ రాష్ట్ర నాయకుడు షేక్.లాల్‌మియా ఆరోపించారు. మంగళవారం మధిరలో జరిగిన పీవైఎల్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదప్రజలు నివసించే ప్రాంతాల్లో సరైన మురుగునీటి వ్యవస్థ, రోడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. జ్వరాలు, రోగాల బారీనపడిన ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే సరైన వైద్యం అందక, వైద్యులు అందుబాటులో లేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని, దీనివల్ల సామాన్యులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు గద్దల సహదేవ, కృష్ణ, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, ఉపేంద్ర, సురేష్ పాల్గొన్నారు.

వీఆర్‌వోల సమస్యలు పరిష్కరించాలని వినతి



మధిర, చింతకానిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్వోలు

మధిర రూరల్: వీఆర్‌వోల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మధిర మండల వీఆర్‌వోలు మంగళవారం తహసీల్దార్ మంగీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్‌వోల సంఘం అధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ వీఆర్‌వోలకు పని ఒత్తిడి తగ్గించాలని, సాదాబైనామాలకు సంబంధించి స్టేషనరీ ఖర్చులు ఇవ్వాలని కోరారు. పనికి తగిన సమయం కేటాయించాలన్నారు. మూడువేల ఎకరాల రెవెన్యూకు ఒక వీఆర్‌వోను నియమించాలని, అదనపు గ్రామాల బాధ్యతలను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు శ్యాంసుందర్, మధు, బాజీ, వైఎస్.రెడ్డి, వసంతబాయి, శ్రీనివాసరావు, కిరణ్‌సింగ్, శేషగిరి పాల్గొన్నారు.

చింతకానిలో: గ్రామరెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్న డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావుకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం మండల అధ్యక్షుడు వి.సర్వయ్య, నాయకులు మధు, నర్సింహారావు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

బోనకల్‌లో: వీఆర్‌వోలు తమ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం వారు తహసీల్దార్ జి.సుదర్శన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో వీఆర్‌వో సంఘ నాయకులు కృష్ణమూర్తి, గోవింద్, బిక్షన్‌సాహెబ్, ప్రకాష్ పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్ డ్యూటీ సర్టిఫికెట్లు వెంటనే విడుదల చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

చింతకాని: మండలంలో ఎన్‌పీఆర్ 2015డ్యూటీ సర్టిఫికెట్లు వెంటనే విడుదల చేయాలని స్థానిక తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావుకు మంగళవారం టీఎస్ యూటీఎఫ్, పీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్లపై తహసీల్దార్ సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయాసంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభించకుండానే శిథిలం

మల్లారంలో పశువైద్యశాల దుస్థితి



నిరుపయోగంగా మల్లారం పశువైద్యశాల భవనం

మధిర రూరల్: మధిర మండలం మల్లారం గ్రామంలోగల పశువైద్యశాల భవనం నిరుపయోగంగా మారింది. ప్రారంభించకుండానే శిథిలావస్థకు చేరుకుంది. దీంతో లక్షలరూపాయలు వెచ్చించి నిర్మించినప్పటికీ అసలు లక్ష్యం నెరవేరకుండాపోయింది. 2003వ సంవత్సరంలో జన్మభూమి కింద రూ.మూడులక్షలతో ఈ గ్రామంలో పశువైద్య ఉపకేంద్ర భవనాన్ని నిర్మించారు. సిబ్బందిని మాత్రం నియమించలేదు. ఈ గ్రామస్థులు అనేక సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు, అధికారులకు సిబ్బందిని నియమించాలని మొరపెట్టుకున్నా పట్టించుకొనే కరువయ్యారు. భవనాన్ని ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా మారింది. భవనంలో చాలాభాగం శిథిలమైంది. భవనం చుట్టూ పెద్దఎత్తున్న ముళ్లకంచెలు పెరిగి అడవిని తలపిస్తోంది. ఈ పశువైద్యశాలను వినియోగంలోకి తీసుకురాకపోవడంతో మల్లారం, జాలిముడి, రామచంద్రాపురం రైతులు తమ పశువులను దూర ప్రాంతంలో గల సిరిపురం పశువైద్యశాలకు తరలించి వైద్యం చేయించుకోవాల్సి వస్తున్నది. ఇంతదూరం తమ పశువులను తీసుకురావాలంటే తీవ్ర ఇబ్బందికరంగా మారిందని, ముఖ్యంగా వర్షాకాలంలో పశువులకు వ్యాధులు వచ్చి మృత్యువాతకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పశువైద్యశాల భవనానికి మరమ్మతులు చేసి వైద్యసిబ్బందిని నియమించి సమస్యను పరిష్కరించాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

సినిమాలు

మధిర

● శాంతి	ఫిదా
● శ్రీలక్ష్మీ శ్రీనివాస	గౌతమ్‌నంద
● వాసవి	నక్షత్రం

'ప్రైవేట్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు అందించాలి'

ఏన్కూరు: జిల్లాలో వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యకార్డులు అందించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొరకొప్పు రామారావు కోరారు. మంగళవారం ఏన్కూరులో జరిగిన ప్రైవేట్ టీచర్స్ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఉద్యోగభద్రత కల్పించాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, జీతభత్యాలు పెంచాలని కోరారు. సమావేశంలో సోమాచారి, అనిల్, జహంగీర్, నర్సింహారావు, రవిబాబు, జ్యోతి, ఉష పాల్గొన్నారు.

నేడు కారేపల్లిలో బోనాలు

కారేపల్లి: కారేపల్లిలో బుధవారం ముత్యాలమ్మకు బోనాలు పండుగ నిర్వహిస్తున్నట్టు గ్రామస్తులు తెలిపారు. పంచాయతీ పాలకవర్గం ఏర్పాట్లు చేసింది. ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో అలంకరించారు. భక్తులు ఇబ్బందులు పడకుండ బారికెడ్లను ఏర్పాటు చేసినట్టు ఆలయ నిర్వహాక అధ్యక్షుడు మండెపుడి శ్రీనివాస్‌రావు, వార్డు సభ్యుడు చంద్ తెలిపారు.

సూర్యతండాలో వైద్యశిబిరం



రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు

కారేపల్లి: మండల పరిధిలోని సూర్యతండాలో మంగళవారం గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీ వైద్యులు హనుమంతరావు ఆధ్వర్యంలో వైద్య సిబ్బం ది రోగులను పరీక్షించారు. తండావాసులకు అవగాహన కల్పించారు. పలువురి ఇళ్లల్లో డ్రమ్ముల్లో, బకెట్లు, రోళ్లల్లో, నీటితొట్టెల్లో నీళ్ళు నిల్వా వున్న వాటిలో చేరిన లార్వాను, తలకప్పలను, దోమలను చూపించి వారి తోటే నీళ్లను పారా పోయించారు. నిల్వఉన్న నీటిని పారాపోయించారు. గతేడాది డెంగ్యూతో ఇదే తండాలో ఇద్దరు మృతి చెందడంతో ఈ సారి ముందస్తుగా వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేశారు. సూపర్‌వైజర్ సరస్వతి ఏఎన్ఎంలు లచ్చమ్మ, సుశీల, నర్సమ్మ, మంగ, కమల పాల్గొన్నారు.

ఉన్నత ఆలోచనలతో విజయం

వైరాలో సైన్స్‌ప్రాజెక్టుల తయారీపై అవగాహన సమావేశం



మాట్లాడుతున్న వైరా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి

వైరా: సైన్స్‌పైన విద్యార్థులకు అవగాహన పెంచాలని వైరా ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పొరుపల్లి జయలక్ష్మి సూచించారు. ఉన్నతమైన ఆలోచనలతో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. 25వ నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్(ఎన్‌సీఎస్‌సీ-2017)లో భాగంగా ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఎన్‌సీఎస్‌సీ జిల్లా కో ఆర్డినేటర్ ఇనుముల వెంకటేశ్వర్లు అధ్యక్షతన మధిర డివిజన్ పరిధిలోని ఉపాధ్యాయులకు నిర్వహించారు. సైన్స్ ప్రాజెక్టుల తయారీపై శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జయలక్ష్మీ మాట్లాడారు. ఆతర్వాత డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ బి.సైదులు మాట్లాడుతూ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అలాగే నేషనల్ సైన్స్ కాంగ్రెస్ నేపథ్యం, సైన్స్ సెమినార్ గురించి వివరించారు. ఎన్‌సీఎస్‌సీ జిల్లా కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్‌సీఎస్‌సీ-2017కు సంబంధించిన ప్రాజెక్టులను పిల్లలచేత ఎలా చేయించాలి, ఆప్రాజెక్టులను ఆన్‌లైన్ చేయించే విధానం గురించి వివరించారు. జిల్లా అకడమిక్ కో ఆర్డినేటర్ ఎం.డానియేల్ నమూనా ప్రాజెక్టుల గురించి వివరించారు. జిల్లాస్థాయి ప్రదర్శనలు అక్టోబర్ 13న ఖమ్మంలో, రాష్ట్రస్థాయి ప్రదర్శనలు అక్టోబర్ 28,29తేదీల్లో హైదరాబాద్‌లోని అయ్యప్పనగర్‌లో, జాతీయస్థాయి ప్రదర్శనలు డిసెంబర్ 27నుంచి 31వరకు గుజరాత్‌లోని అహ్మాబాద్‌లో జరుగుతాయని వివరించారు. డీఆర్‌పీ మాధవి పాల్గొన్నారు.

'రోడ్డు విస్తరణలో నష్టం జరగొద్దు'

కొణిజర్ల: ఖమ్మం నుంచి కొణిజర్ల మీదగా రోడ్డు విస్తరణ జరపాలని ప్రభుత్వం చూస్తుందని, రోడ్డు విస్తరణ వలన ఎవరికి నష్టం జరగకుండ చూడాలని సీపీఎం జిల్లా నాయకులు వీరభద్రం, కృష్ణయ్య, మండల కార్యదర్శి కృష్ణ కోరారు. మంగళవారం సీపీఎం కార్యాలయంలో వారు మాట్లాడారు. రోడ్డు విస్తరణ ద్వారా తనికెళ్ల, కొణిజర్ల, పల్లిపాడు, సామాన్యుల ఇళ్ల షాపులుకు నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతనిప్పు చలపతిరావు, వెంకటేశ్వర్‌రావు, అన్నారపు వెంకటేశ్వర్లు, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలి: సీపీఎం



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా: ఇందిరమ్మ, ఉపాధి, మరుగుదొడ్లు, మధ్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బోడేపూడి వీరభద్రం అధ్యక్షతన మంగళవారం వైరాలో జరిగిన సీపీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ బిల్లులు రాక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గురువారం ఖమ్మంలో జరిగే ప్రజాసంఘాల, సామాజిక సంఘాల ఐక్యవేదిక సదస్సును విజయవంతం చేయాలని కోరారు. విప్పలమడక సర్పంచ్ పొరుపల్లి కృష్ణారావు, తాటిపూడి ఎంపీటీసీ సభ్యుడు మంచల జయరావు, సీపీఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, నాయకులు తుమ్మల జాన్‌పాపయ్య, కొప్పుల వెంకటేశ్వర్‌రావు, నల్లమోతు వెంకటనారాయణ పాల్గొన్నారు.

'ఉపాధి హామీకి నిధులు కేటాయించాలి'

కొణిజర్ల: ఉపాధిహామీ నిధులు కేటాయించాలని, వ్యవసాయకార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం కొణిజర్లలో లింగాల యోహాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల పట్ల కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయని విమర్శించారు. ఉపాధిపథకం నిధులు కేటాయింపు, నిత్యవసర వస్తువులను కుదించ వద్దని కోరుతూ ఈనెల 9వ తేదీన ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద అఖిల బారత వ్యవసాయకార్మికసంఘం ఆధ్వర్యంలో ధర్నా జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విధానాలపై పాలకులు చేస్తున్న నిర్లక్ష్యం దోరణికి నిరసనగా నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి చెరుకుమళ్ల కుటుంబరావు, మోదుగు వెంకటి, చందా మదార్, కంకణాల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల త్వరగా కోలుకోవాలని చర్చిలో ప్రార్థనలు



చర్చిలో ప్రార్థనలు చేస్తున్న నాయకులు

వైరా: ఆర్అండ్‌బీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు త్వరగా కోలుకోవాలని వైరాలోని చర్చిలో మంగళవారం టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రార్థనలు చేశారు. తుమ్మల త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగిరావాలని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనాలని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు తన్నీరు నాగేశ్వరరావు, మెండెం ఇసాక్‌బాబు, పూర్ణకంటి రామారావు, నల్లగట్ల తిరుపతిరావు, పర్సా వెంకటగౌడ్, శనగ ప్రమోద్, గుండెబోయిన ప్రశాంత్, పొట్టపల్లి నాగేశ్వరరావు, ముదిగొండ్ల వెంకటనారాయణ, పుల్లయ్య పాల్గొన్నారు.

కారేపల్లి, ఏన్కూరులో భారీ వర్షం



ఏన్కూరులో వర్షం కురుస్తున్న దృశ్యం

ఏన్కూరు: ఏన్కూరు మండలంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. అడపాదడపా కురుస్తున్న వర్షాలు పత్తికి ప్రాణం పోశాయి. రైతులు వర్షాలతో ఊరటచెందుతున్నారు.

కారేపల్లి: మండలంలో సోమవారం నుంచి రెండు రోజులుగా బారీగా వర్షం కురుస్తుంది. మంగళవారం కురిసిన బారి వర్షంతో చెరువుల్లో, కుంటల్లోకి వరదనీరు బారీగా చేరింది.వర్షం రాకతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలి: యూటీఎఫ్

ఏన్కూరు: పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఏన్కూరులో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ అరుణకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో 2004నుంచి నియమించిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పింఛన్ పథకం రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శులు షేక్.రంజాన్, నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఏన్కూరు: ఓ వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టుకున్నారు. మండల పరిధిలోని తిమ్మారావుపేటలో వేముల రాజేష్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 20క్వింటాళ్ల బియ్యాన్ని సివిల్‌సప్లయి అధికారులు, పోలీసులు సోమవారం రాత్రి దాడిచేసి పట్టుకున్నారు. అతనిపై 6ఏ కేసు నమోదు చేశారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మంగళవారం ఉదయం రెవెన్యూ అధికారుల సమక్షంలో ఆబియ్యాన్ని ఏన్కూరు డీలర్‌కు అప్పగించారు. ఈ దాడుల్లో సివిల్‌సప్లయి డీటీ మురళీకృష్ణ తోపాటు, పోలీసు సిబ్బంది సంజీవరావు, రవి, రామకృష్ణ పాల్గొన్నారు.

ఐబీ స్థలంలో చేపల మార్కెట్ వద్దు

తహసీల్దార్‌కు సీపీఐ, సీపీఎం వినతి

వైరా: వైరా ఆర్టీసీ బస్టాండ్‌కు ఎదురుగా కూరగాయల మార్కెట్ రోడ్డులోని నీటిపారుదలశాఖ స్థలంలో చేపల మార్కెట్‌ను ఏర్పాటుచేయవద్దని కోరుతూ సీపీఎం, సీపీఐ నాయకులు మంగళవారం తహసీల్దార్ కోట రవికుమార్‌కు ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ స్థలం చుట్టూ నివాస స్థలాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఇండోర్‌స్టేడియం, ఐబీ కార్యాలయం, గెస్ట్‌హౌజ్ ఉన్నాయని ఇక్కడ చేపలమార్కెట్ నిర్మిస్తే దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. అవసరమైన పక్షంలో వైరా రిజర్వాయర్‌కు సమీపంలో చేపల మార్కెట్‌ను ఏర్పాటుచేయాలని కోరారు. సీపీఎం, సీపీఐ మండల కార్యదర్శులు సుధాకర్, గోపాలరావు, ఆపార్టీల నాయకులు మిట్టపల్లి రాఘవరావు, దొనపాటి పుల్లయ్య, సూరయ్య, మురళీ, వ్యాపారులు నూకల వాసు, నూకల శ్రీనివాసరావు, నాగసాంబశివరావు, అనంతాచారి, రాజశేఖర్ పాల్గొన్నారు.

డాక్టర్ 'కాపా'కు సీపీ అభినందన



డాక్టర్ కాపాను సన్మానిస్తున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

వైరా: లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణను ఖమ్మం పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ అభినందించారు. హరితహార కార్యక్రమంలో భాగంగా ఈనెల 16న లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ట్రీగార్డ్స్ పంపిణీ కోసం సీపీని ముఖ్యఅతిథిగా ఆహ్వానించేందుకు మంగళవారం ఖమ్మంలోని పోలీసు కార్యాలయానికి వెళ్లిన సమయంలో డాక్టర్ మురళీని సన్మానించి అభినందించారు. ఆతర్వాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి వెళ్లి డీఎంహెచ్‌వో డాక్టర్ కొండలరావును డాక్టర్ కాపా బృందం కలిసింది. ఈనెల 15వతేదీ నుంచి జరిగే రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కలిసి పనిచేస్తుందని డీఎంహెచ్‌వోకు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కేబినేట్ సెక్రటరీ యు.శ్యాంబాబు, జోన్ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, డాక్టర్ సత్యనారాయణరెడ్డి, మండవ రామారావు పాల్గొన్నారు.

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాస్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : ------------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: థర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది థర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : -------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : -------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్స్‌పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్‌పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : --------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: -------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పంధొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పంధొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసీఎల్

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసీఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఓఐసీఎల్

ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఓఐసీఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 300**
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చరీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp


బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం ఐదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబేషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డ్‌కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
   1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
   3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
   1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
   1) మొదటి చార్టర్ చట్టం - 1793
   2) రెండో చార్టర్ చట్టం - 1813
   3) మూడో చార్టర్ చట్టం - 1883
   4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
   1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
   1) నెహ్రూ
   2) సర్దార్ వల్లభాయ్ పటేల్
   3) సుభాష్ చంద్రబోస్
   4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
   1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
   1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
   3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
    1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
    1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
    1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
    3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1856 2) 1857
    3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
    1) లార్డ్ మెకాలే 2) కారన్ వాలిస్
    3) విలియం బెంటింగ్
    4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
    1) రవీంద్రనాథ్ ఠాగూర్
    2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
    3) సుభాష్ చంద్రబోస్
    4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
    1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
    3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
    1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
    3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
    1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
    3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
    1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
    3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
    1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
    3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
    1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
    1) దాదాబాయి నౌరోజీ
    2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
    3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
    1) 1909 చట్టం 2) 1813 చట్టం
    3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
    1) లార్డ్ మెకాలే 2) మార్లే
    3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
    1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
    1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
    1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
    3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
    1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
    3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



    1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
    1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
    3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
    1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
    3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
    1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
    1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
    1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
    1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
    1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
    1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
    3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
    1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
    3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
    4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
    1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
    3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
    3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
    1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
    3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
    1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌**ల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

ఆపదలో ఆదివాసీ!



ఇప్పటికీ దరిచేరని అభివృద్ధి ప్రణాళికలు

ఇప్పుడు ఉనికి కోసమే పోరాడాల్సిన దౌర్భాగ్యం..!

ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో ఒరిగిందేంటి..?

వీడని విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి వెతలు

'పోలవరం'లో మునగనున్న అడవిబిడ్డల బతుకులు

భద్రాచలం: స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు కావస్తున్నా.. అడవితల్లిని నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసీల బతుకుల్లో ఏమాత్రం మార్పులేదు. అనేక సమస్యలు వారిని దశాబ్దాల తరబడి వెంటాడుతున్నా.. పరిష్కారానికి ఏ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో కృషి చేసిన దాఖలాలు లేవన్నది యధార్థం. ఆదివాసీల రక్షణ కోసం రాజ్యాంగంలోనే ఎన్నో చట్టాలు పొందుపరిచారు. అందులో ఐదు, ఆరు షెడ్యూళ్లకు అనుగుణంగా రిజర్వేషన్లు, చట్టాలు రూపొందించబడ్డాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా 1/70 చట్టం(భూ బదలాయింపు చట్టం). ఐదు, ఆరు షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల స్వయం పాలన కోసం షెడ్యూల్ ప్రాంతాల పంచాయతీరాజ్ చట్టం 1996(పెసా)ను తీసుకొచ్చారు. అయినా.. ఏం లాభం..? అవి కాగితాల్లోనే భద్రంగా ఉన్నాయి తప్ప, సరిగా అమలైన దాఖలాల్లేవు. ఈ పరిస్థితి ఇలాఉంటే.. మరోవైపు ఆదివాసీల సంస్కృతిని ధ్వంసం చేసి, వారి బతుకులను తెగిన గాలిపటంగా మార్చబోతున్న పోలవరం ప్రాజెక్టు వారి మనుగడకే ముప్పుగా తయారైంది...

హక్కుల కోసం దశాబ్దాల పోరు..

ఆదివాసీలు తమ హక్కుల కోసం పోరాడాల్సిన దుస్థితి ఇంకా నెలకొనే ఉంది. ఏజెన్సీ ప్రాంతంలో భూమి, నీరు, అడవి, ఖనిజ సంపద పూర్తిగా అడవినే నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసీలదే. ఈ విషయం అందరికీ తెలిసినా.. ప్రభుత్వాల నిర్ణయాలు, పాలకుల అక్రమాలు వారి నుంచి అవన్నీ లాగేసుకుంటున్నారన్నది జగమెరిగిన సత్యం. ఇలాంటి పరిస్థితుల్లో తమ పక్షాన పోరాటం చేసేందుకు సైతం ఎవరూ ఆసక్తి చూపించట్లేదని, ఇక తమకు దిక్కెవరని ఆదివాసీలు వాపోతున్నారు. ఆదివాసీల భూ పరిరక్షణ కోసం ఏర్పాటైన 1/70 చట్టాన్ని ప్రభుత్వాలే ఉల్లంఘిస్తున్నాయని, అభివృద్ధి ముసుగులో కార్పొరేట్ సంస్థలకు రాచబాట వేసి, తమను అడవి నుంచి వెళ్లగొట్టేందుకు తెర వెనుక ప్రయత్నాలు ముమ్మరం అవుతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు.

దరిచేరని అభివృద్ధి ప్రణాళికలు..

ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం రూ.వందల కోట్ల నిధులు ప్రతిపాదిస్తున్నామని చెబుతున్నా.. అవి ఆచరణలో ఆదివాసీలకు చేరడం లేదనే విమర్శలున్నాయి. నేటికీ భద్రాచలం ఏజెన్సీలోని చర్ల మండలం కుర్నపల్లి, పులిగుండాల, కొండవాయి, దుమ్ముగూడెం మండలంలోని పైడిగూడెం, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో ఎన్నో అవసరమైన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. వర్షాకాలం వచ్చిందంటే గర్భిణులు, బాలింతలు, రోగులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం.

విద్య, ఉపాధి వెతలు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి వెతలు ఆదివాసీలను వెంటాడుతున్నాయి. ప్రధానంగా అక్షరాసత్యశాతం మరింతగా మెరుగుపడాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పిస్తున్నామని పేర్కొంటున్నా.. ఆచరణలో కనిపించట్లేదనే విమర్శలున్నాయి. వైద్యం విషయానికొస్తే.. జిల్లాలో 29 పీహెచ్‌సీలుండగా అందులో చాలా చోట్ల అత్యవసర సమయంలో వైద్య సేవలు అందడంలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లోనూ తమకు పూర్తిగా అన్యాయమే జరుగుతోందని ఆదివాసీ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

అలంకార ప్రాయంగా ఐటీడీఏ

భద్రాచలం ఐటీడీఏ 1975లో ఏర్పడినప్పటికీ.. ఇప్పటివరకూ దానివల్ల పెద్దగా ఉపయోగం లేదనేది వాదన. ఉమ్మడి రాష్ట్ర, జిల్లాల విభజన అనంతరం భద్రాచలం ఐటీడీఏ పరిపాలన మరింత తీసికట్టుగా తయారైందని అంటున్నారు. ఐటీడీఏ పీవోగాగా ఉన్న రాజీవ్‌గాంధీ హనుమంతు జిల్లా కలెక్టరుగా వెళ్లడతో.. ఏడాది నుంచి పీవో లేని దుస్థితి. ఈ చర్య ఆదివాసీలపై సర్కారుకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని ఆదివాసీ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

పోలవరం గండం..

ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో ఆదివాసీల బతుకులు అగమ్యగోచరంగా మారనున్నాయి. ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లోని సుమారు 400 ఆదివాసీ గ్రామాలు నీట మునగనున్నాయి. పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావంతో మరో 140 గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని తెలంగాణ సాగునీటి రంగ నిపుణుల అభిప్రాయం. ఈ ప్రాజెక్టు వల్ల సంస్కృతి, సంప్రదాయాలతోపాటు, తమ ఉనికికే ప్రమాదం పొంచి ఉందని ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారు. ఏ ప్రభుత్వాలూ తమ బతుకు గురించి పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

మూగబోతున్న గళం..

ఆదివాసీల తరపున సీనియర్ ఐఏఎస్ అధికారులు బీడీ శర్మ, ఎస్ఆర్ శంకరన్, న్యాయవాది బాలగోపాల్, మానవ హక్కుల పరిరక్షణ నాయకులు బుర్రా రాములు, ప్రొఫెసర్ జనార్దన్‌రావు వంటివారు దశాబ్దాల పాటు ఆదివాసీల తరపున తమ గళాన్ని వినిపించారు. ఇటీవల ఆ మహనీయులు మరణించడంతో.. తాము దిక్కులేనివారమయ్యామని ఆదివాసీలు మనోవేదన చెందుతున్నారు. ఒక సంఘంగా ఒక భూమ్మీద బతుకుతూ.. తమ బతుకులనే ధ్వంసం చేయడం అన్యాయమని, ఈ దారుణానికి ఒడిగట్టొద్దని వేడుకుంటున్నారు. తమకు బతుకునివ్వాలని, తమను బతకనివ్వాలని రెండు చేతులూ జోడిస్తున్నారు...



తాగునీటికి తప్పని ప్రయాస..



వికసించని ఆశలు.. మోడువారిన బతుకులు..



అడవి బిడ్డల భవంతులు ఇవే..



కూటి కోసం వేట తిప్పలు..

ఆలయాల్లో పూజలు ప్రారంభం

ఖమ్మం సాంస్కృతికం: చంద్రగ్రహణం నేపథ్యంలో మూసివేసిన ఆలయాల్లో తిరిగి మంగళవారం పూజలు ప్రారంభమయ్యాయి. గ్రహణం నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం నుంచి ఆలయాలను మూసివేసిన విష యం తెలిసిందే. ఆలయాల్లో సంప్రోక్షణ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.



ఖమ్మం స్తంభాద్రి ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

ఈ ఫొటోకు జాతీయ స్థాయిలో..

మొదటి బహుమతి

ఖమ్మం కలెక్టరేట్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో ఖమ్మానికి చెందిన చావా సంపత్‌కుమార్ జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. వైల్డ్‌లైఫ్ (నేచురల్) విభాగంలో సంపత్‌కుమార్ తీసిన ఈ పులుల ఫొటో అవార్డును కైవసం చేసుకుంది. దీనితో పాటు బ్లాక్ అండ్ వైట్ విభాగంలోనూ సంపత్‌కుమార్ తీసిన ఫొటోకు జాతీయ స్థాయి ప్రోత్సాహక బహుమతి లభించింది.



సంపత్ కుమార్



ఖైరతాబాద్ గణేశుడి వద్ద ఎన్టీఆర్



విభిన్న రూపాల్లో గణపతి



2016లో



గణపతి ఘన చరిత్ర

- 63 సంవత్సరాల నుంచి విభిన్న రీతుల్లో భక్తులకు దర్శనం...

మన హైదరాబాద్‌లో ఖైరతాబాద్ అనగానే భారీ గణపతి గుర్తుకొస్తాడు. ఆనాడు స్వాతంత్ర్యోద్యమ సమయంలో భారతీయులందరినీ సమైక్య పరచాలని స్వాతంత్ర్య సమరయోధుడు బాల గంగాధర్ తిలక్ మన దేశంలో వినాయక ఉత్సవాలు, సామూహిక నిమజ్జనాలను ప్రారంభించారు. హైదరాబాద్‌లో ఈ గణేష్ ఉత్సవాలు 1954లో ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం విభిన్నరూపాల్లో గణనాథుడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఉత్సవాలు వైభవంగా జరగడంలో సీఎల్పీ మాజీ నేత పి. జనార్దన్‌రెడ్డి ప్రధాన పాత్ర పోషించారు. ఉత్సవాలు మొదలు పెట్టి 2015కి 60సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఎత్తును అప్పటి నుంచి ఒక్కో అడుగు తగ్గిస్తున్నారు.

ఖైరతాబాద్ : అప్పట్లో హైదరాబాద్‌లో కేవలం మూడుచోట్ల వినాయక ఉత్సవాలు జరిగేవి. గౌలీగూడ చమన్, ఖైరతాబాద్‌తో పాటు బేగంబజార్‌లో ఉత్సవాలను ప్రారంభించారు. ఖైరతాబాద్‌లో సింగరి శంకరయ్య అనే వ్యక్తి 1954లో గణేష్ ఉత్సవాలను ప్రారంభించారు. మొదటి సంవత్సరం హుస్సేన్‌సాగర్ తీరం, పవర్ హౌస్‌ల సమీపంలో ఉన్న వినాయకుడి ప్రాచీన గుడి వద్ద ఈ ఉత్సవాలను ప్రారంభించారు. అప్పుడు ఒక్క అడుగు ఎత్తుతో గణేషుడిని తయారుచేయించి స్థానికులు పూజలు చేసిన అనంతరం పక్కనే ఉన్న హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేసేవారు. ఈ ఉత్సవాలకు నగరంలో ఆదరణ లభించడంతో ఖైరతాబాద్‌లో వినాయకుడి ఎత్తును పెంచడం ప్రారంభించారు.

ఈ సంవత్సరం 63వ సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ 60 సంవత్సరాల అనంతరం ఒక్కో అడుగు తగ్గిస్తామని ప్రకటించి 2015లో 59 అడుగులు, 2016లో 58 అడుగులుగా వినాయకుడిని తయారుచేయగా ఈ సంవత్సరం 57 అడుగులు చేస్తామని తెలిపినా విగ్రహం ఎత్తు బేస్‌తో కలిపితే 60 అడుగులైంది.

ఖైరతాబాద్‌లో విభిన్న గణపతులు.....

ఖైరతాబాద్‌లో భక్తుల విశ్వాసంమేరకు, ప్రజాభిప్రాయం, వేద పండితుల సూచనల మేరకు విగ్రహాలను తయారుచేస్తారు...ప్రతి సంవత్సరం ఆ కాలానికి అనుగుణంగా వినాయకుడిని ఏ రకంగా పూజిస్తే మేలు కలుగుతుందో ఆ వినాయకుడిని తయారుచేస్తారు.

ఇందులో విశేష ఆదరణ పొందిన వాటిల్లో విశ్వరూప గణపతి, మత్స్య గణపతి, సిద్ధిబుద్ధి గణపతి, మహానాగ గణపతి, గోమాత గణపతి,హంస గణపతి , సింహ వాహన గణపతి, శివ పార్వతుల గణపతి, కలశ గణపతి,శివ లింగ గణపతి, ఎలుక వాహన గణపతి, పంచముఖ గణపతి, అభయ గణపతి, ద్విముఖ గణపతి, త్రిముఖ గణపతి,విష్ణురూప గణపతి, శంఖు గణపతి, అశ్వవాహన గణపతి, సర్ప గణపతి, గరుడ వాహన గణపతి, త్రిశక్తి మయ మోక్ష గణపతి, గోనాగ చతుర్ముఖ గణపతి, శక్తి పీఠ శివ నాగేంద్ర గణపతి, మూషిక వాహన వినాయకుడు, సర్ప సింహాసన వినాయకుడు పేరు గాంచాయి.

పీ జనార్దన్‌రెడ్డి సహకారం వల్లే ఉత్సవాలకు పేరు.....

- ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ......

ఖైరతాబాద్‌లో ఉత్సవాల వెనుక 1975 నుంచి దివంగత కాంగ్రెస్ సీఎల్పీ మాజీ నేత పి జనార్దన్‌రెడ్డి సహకారం ఎంతగానో ఉండేది. అప్పట్లో సింగరి శంకరయ్యకు సహాయం చేసిన పి జనార్దన్‌రెడ్డి శంకరయ్య మరణానంతరం ఉత్సవాలు నిర్వహిస్తున్న సింగరి సుదర్శన్‌కు అండగా నిలిచారు. అప్పట్లో కొన్ని ప్రభుత్వాలు ఖైరతాబాద్ గణపతి ఎత్తుపై ఆంక్షలు విధించడంపై పీజేఆర్ పోరాడి ఎత్తు తగ్గించేది లేదని వాదించి ఉత్సవ కమిటీకి అండగా నిలిచారు. అప్పట్లో ఖైరతాబాద్ గణపతి ఈ ప్రాంతంలో నెలరోజుల పాటు ఉండి అనంతరం నిమజ్జనానికి తరలేవారు. జనార్దన్‌రెడ్డి కృషి వల్లే ఈ గణపతి ప్రాంగణంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆర్అండ్‌బీ శాఖ, పోలీసు శాఖ, మునిసిపల్ శాఖ , ఇరిగేషన్ శాఖ, పీడబ్ల్యూ వర్క్‌షాపు, తదితర శాఖల సమన్వయంతో నిమజ్జనానికి తరలించేవారు. 2016లో కూడా గణపతి ఎత్తును తగ్గించాలని ప్రభుత్వ యంత్రాంగం ఉత్సవ కమిటీపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చింది. గణేశ్ పండుగ నిర్వాహకులు ఉద్యమించడంతో ఎత్తు విషయంలో విధించిన ఆంక్షలను ప్రభుత్వ యంత్రాంగం వెనక్కి తీసుకుంది. ఖైరతాబాద్ గణపతిని పూజించడం సెంటిమెంట్‌గా మారడంతో ప్రభుత్వం ఈ గణపతి వద్దఅన్ని ఏర్పాట్లను చేస్తోంది.









‘త్రీటౌన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి’

ఖమ్మం అర్బన్: త్రీటౌన్ ప్రాంత అభివృద్ధికి మునిసిపల్ కార్పొరేషన్ పాలక వర్గం ప్రత్యేక నిధులు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ సలాం డిమాండ్ చేశాడు.. సమస్యలను గుర్తించేందుకు మంగళవారం సీపీఐ ప్రతినిధి బృందం త్రీటౌన్ లో పర్యటించింది.. ఈసందర్భంగా స్థానికంగా పలు సమస్యలను గుర్తించిన అనంతరం సలాం మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని డిమాండ్ చేశారు.

సినిమాలు

● ఆదిత్య	జబ్ హ్యారీమెట్ సెజల్
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	నక్షత్రం
● నర్తకి	దర్శకుడు
● తిరుమల	గౌతమ్‌నందా
● కిన్నెరసాని	బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్
● శ్రీనివాస	నిన్నుకోరి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● **ఇంద్ర**

- ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్‌ఈఎల్)
- మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- సాయంత్రం : 4.30, 6.00
- రాత్రి : 11.30, 12.30

● **సూపర్ లగ్జరీ**

- ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

నిధులు నిష్ఫలం.. శ్రమ వృథా..



మురుగునీటితో నిండిన రైల్వే అండర్‌బ్రిడ్జి

● ప్రజల అవస్థలు యథాతథం.. ● నిరుపయోగంగా రైల్వే అండర్ బ్రిడ్జి

ఖమ్మం అర్బన్: ఖమ్మం నగరంలో నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ) నిరుపయోగంగా మారింది.. రూ.కోట్లతో నిర్మించిన రూపు రేఖలు చూస్తే దీనిని ఇటీవలే ప్రారంభించారంటే నమ్మరు.. నగరంలోని మామిళ్ల గూడెం, సారధినగర్‌ల మధ్య నిర్మించిన ఇటీవలే ప్రారంభించిన వంతెన ఎందుకూ పనికి రాకుండా ఉంది.. పిచ్చి మొక్కలు మొలిచి, వరద బురద నిలిచి శిథిలంగా మారింది.. హడావుడిగా పూర్తిచేసి మొక్కుబడిగా ప్రారంభించటంతో వంతెన కలమూణ్ణాళ్ల ముచ్చగానే మారింది.. వంతెనకు మామిళ్ల గూడెం వైపు, సారధి నగర్ వైపు ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్లు ఒక్క వానకే కొట్టుకు పోవటం పనుల నాణ్యకు అద్దంపడుతోంది. రాకపోకల ప్రయోజనం కోసం నిర్మించిన ఈ వంతెన ప్రయాణాలకు ఉపయోగ పడకపోగా మురుగు నీరు నిలిచి తీవ్ర అపరిశుభ్రం, దోమల ఉధృతికి కారణం అవుతోంది.. గత దశాబ్దకాలంగా తీరని కలగా ఉన్న వంతెన సదుపాయం కోసం స్థానికులు తీవ్ర ఆందోళన చేయటంతో ఎట్టకేలకు ఏర్పా టు చేసినప్పటికీ పనుల్లో నాణ్యత పట్టించుకోక పోవటం, పూర్తి స్థాయిలో పక్కాగా నిర్మించకుండా మమ అనిపించారు.. వంతెనను అనుసంధానించే అప్రోచ్ రోడ్డు విషయమై మామిళ్ల గూడెం వైపు వివాదం పరిష్కారం కాలేదు.. అప్రోచ్ ఏర్పాటుచేయాల్సిన స్థలం దేవాదాయ శాఖకు చెందినది కాగా ఈ స్థలాన్ని ఆర్‌యూబీకి ఇచ్చేందుకు వారు అంగీకరించటం లేదు.. దీంతో వంతెనను మరో వైపు తాత్కాలికంగా అప్రోచ్ రోడ్డు వేసి హడావుడిగా గత మూడునెలల క్రితం ప్రారంభించినా వారం రోజుల లోపే రోడ్డు వరదకు కొట్టుకుపోయి ఆర్‌యూబీ టన్నెళ్లలో వరద నీరు నిలిచింది. రోడ్డుకు వంతెనకు లెవెల్స్ కుదరక పోవటం, వంతెనకు సంబందించిన ప్లాన్‌లో సరైన ప్రణాళిక లేక పోవటం వల్లే వరద నీరు టన్నెళ్లలో నిలిచి ఉంటోందన్న ఆరోపణలున్నాయి. త్రీటౌన్ ప్రాంతాన్ని నగరంలోని ఇతర ప్రాంతాలకు అనుసంధానించేందుకు ఈ వంతెన ఎంతగానో ఉపయోగపడుతుంది.. ఇక్కడ వంతెన లేకపోవటంతో ఇరు ప్రాంతాలకు చెందిన పలు డివిజన్ల ప్రజలు రైలు పట్టాలపై ప్రమాదకరంగా ప్రయాణించాల్సి వస్తోంది.. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల బాధలు చెప్పనలవి కాకుండాఉన్నాయి.. సైకిళ్లను పట్టాలు దాటించాల్సి వస్తోండటంతో విద్యార్థినులు ప్రయాసలకు గురవుతున్నారు..

నాసిరకం పనులకు నిదర్శనం

నాగండ్ల దీపక్‌చౌదరి, కార్పొరేటర్

నాసిరకంగా కొనసాగుతున్న పనులకు రైల్వే అండర్ బ్రిడ్జి అద్దం పడుతోంది.. ప్రారంభించిన కొద్దినెలల్లోనే వంతెన శిథిలావస్థకు చేరడం ఇందుకు ఉదాహరణ.. త్రీటౌన్‌ను, ఇతర ప్రాంతా లకు కలిపే ఈ వంతెన వల్ల వేలాది మందికి ప్రయోజనం ఉంటుంది.. అయితే వంతెనను పూర్తిస్థాయిలో పక్కాగా ప్రారంభించటంలో కార్పొరేషన్ తీవ్రనిర్లక్ష్యం వహించింది.. అధికారులు ఇప్పటికైనా స్పందించి వంతెన స్థలసమస్య పరిష్కరించి ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

చెల్లని చెక్కు కేసులో ఆరు నెలల జైలు

ఖమ్మం లీగల్: చెల్లని చెక్కు కేసులో ఖమ్మం పట్టణం బుర్హాన్‌పురానికి చెందిన నిందితుడు గుడిపూడి నాగేశ్వరరావుకు న్యాయమూర్తి ఆరునెలలు జైలు శిక్ష విధించారు. దీంతో పాటు నిందితుడు ఫిర్యాదికి ఏడులక్షల 35వేల రూపాయలు చెల్లించాలని కింద కోర్టు ఇచ్చిన తీర్పును సమర్ధిస్తూ న్యాయమూర్తి మంగళవారం తీర్పుచెప్పారు. కేసు వివరాలు ఖమ్మం పట్టణం మామిళ్లగూడేనికి చెందిన ఫిర్యాది జి.సురేష్ వద్ద నిందితుడు 2012లో ఆరు లక్షల రూపాయలు అప్పుతీసుకున్నాడు. అనంతరం అప్పుతీర్చే క్రమంలో ఫిర్యాదికి 2013లో చెక్కు ఇచ్చాడు. నిందితుని ఖాతాలో సరిపడా డబ్బులు లేక పోవడంతో చెక్కు నిరాదరణకు గురైంది. బాధితుడు కోర్టును ఆశ్రయించగా విచారణ అనంతరం ఖమ్మం షెడ్యూల్డ్ జాతులు మరియు షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక సెషన్స్‌కోర్టు, అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ బి.జ్ఞానేశ్వరరావు నిందితుడికి పైవిధంగా తీర్పుచెప్పారు.

‘యువత డ్రగ్స్ బారిన పడొద్దు’

ఖమ్మం ఎడ్యుకేషన్: యువత డ్రగ్స్ బారిన పడవద్దని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి సోమిరెడ్డి అన్నారు. మంగళ వారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ నిరోధంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల ఉజ్వల జీవితం పాడవుతుందన్నారు. డ్రగ్స్ వాడకం మనిషిని అదోగతి పట్టిస్తుందని, దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సదస్సులో ఆ శాఖాధికారులు సర్వేష్, ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ మాధురి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్

మయూరి సెంటర్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు ఏబీవీపీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఏబీవీపీ జిల్లా కో కన్వీనర్ పృధ్వీనాయక్ మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు చలోకలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

‘వర్గీకరణ బిల్లు పెడితే బీజేపీ పతనమే’

మయూరి సెంటర్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో పెట్టకూడదంటూ తెలంగాణ మాలమహానాడు ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 12 వరకు న్యూఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద జరిగే హలో మాలచలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెడితే బీజేపీ పతనం ఖాయమని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ మాలమహానాడు ఆధ్వర్యంలో నిరసనలు, ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించి ఢిల్లీలో జరిగే నిరాహార దీక్ష, ధర్నాకు మాలలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ సమస్యలను దళితుల హక్కులను అగ్రవర్ణ రాజకీయ నాయకులు పక్కదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో తెలంగాణ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు జాకబ్ ప్రతాప్, పోతురాజు బాల పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

నేడు మండలాల్లో యూటీఎఫ్ ధర్నా

ఖమ్మం ఎడ్యుకేషన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 9న అన్ని మండల కేంద్రాల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాల ని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబాబు కోరారు. మంగళ వారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో ఖమ్మం, పాలేరు డివిజన్ కమిటీల సమావేశంలో మాట్లాడారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆయా మండల నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్‌ను సందర్శించిన కిసాన్‌మోర్చా నాయకులు



మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణతో మాట్లాడుతున్న నాయకులు

ఖమ్మం స్పోర్ట్స్: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను కిసాన్ మోర్చా నాయకులు మంగళవారం సందర్శించారు. మార్కెట్‌లో ఈ-నామ్ వ్యవస్థ అమలు, గతంలో రైతులపై, వ్యాపారులపై పెట్టిన కేసులు, రైతులకు నగదు చెల్లింపులపై ఏఎంసీ చైర్మన్ కృష్ణను, మార్కెట్ సెక్రటరీ ఆర్. సంతోస్ కుమార్‌లతో చర్చించారు. ఈనామ్ వ్యవస్థ ద్వారా కొనుగోళ్ల ప్రారంభమైతే ఆ కొనుగోలు కేంద్రం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫొటోను పెట్టాలని వారు కోరారు. సందర్శించిన వారిలో రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు నంద్యాల శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సన్నె ఉదయ్‌ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గెంటేల విద్యాసాగర్‌రావు, రాష్ట్ర ఆర్‌టీఐ కన్వీనర్ రామారావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వరరావు, బీజేపీ జిల్లా సెక్రటరీ కోటేరు మోహన్ రెడ్డి, మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ రెడ్డి, జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు చెరుకుమళ్ల వీరస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి వెంకన్న పాల్గొన్నారు.

రేపు కార్పొరేషన్‌స్థాయి పీఈటీలు, పీడీల సమావేశం

ఖమ్మం స్పోర్ట్స్: ఈనెల 10వ తేదీన స్థానిక శాంతినగర్ పాఠశాలలో ఖమ్మం కార్పొరేషన్ స్థాయి పీఈటీలు, పీడీల సమావేశం నిర్వహించనున్నట్టు పాఠశాల క్రీడల కార్పొరే షన్ సెక్రటరీ యల్లారెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీల షెడ్యూల్ విడుదల అయిన సందర్భంగా ఈ సమావేశం ఉంటుందన్నారు.

వీఆర్వోల సమస్యలు పరిష్కరించాలి

తహసీల్దార్లకు వినతిపత్రాల అందజేత

ఖమ్మంటౌన్: వీఆర్వోల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ నిరసనలో భాగంగా తెలంగాణ వీఆర్వోల సంక్షేమ సంఘం పిలుపుమేరకు వీఆర్వోలు మంగళవారం అర్బన్ ఎమ్మార్వో జి.శ్రీలతకు వినతి పత్రం అందించారు. తమన్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుండా పెండింగ్‌లో ఉంచిందని వీఆర్వోలు ఆవేదన వ్యక్తంచేశారు. వీఆర్వోలకు గ్రామాలలో కార్యాలయాలు ఏర్పాటుచేసి. బల్లలు, కుర్చీలు ఇవ్వాలని కోరారు. వీఆర్వోలకు స్టేషనరీ ఖర్చులు ఇవ్వాలని, అలాగే సమగ్ర భూసర్వే చేసి రికార్డులు ఆధునీకరించాలని, వీఆర్వోలకు డిజిటల్ లాగిన్‌ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీవీఆర్వోల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్‌కె మస్తాన్, అసోసియేటెడ్ అధ్యక్షుడు ఎం.బాలయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్లు, కోశాధికారి ఆర్.లక్ష్మిప్రసన్న, వీఆర్వోలు పాల్గొన్నారు.



తహసీల్దార్ శ్రీలతకు వినతి అందజేస్తున్న వీఆర్వోలు

రఘునాథపాలెం: వీఆర్వోల దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చీమల నాగేంద్రబాబు, అన్నం రవికుమార్‌లు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం తహసీల్దార్ తిరుమలాచారికి వినతిపత్రం సమర్పించారు. వీఆర్వోలకు కార్యాలయ భవనాలు నిర్మించి పర్నీచర్ స్టేషనరీ ఏర్పాటు చేయాలన్నారు. సమగ్ర భూసర్వే నిర్వహించి రెవెన్యూ రికార్డులను ఆధునీకరించాలన్నారు. ప్రతి 3వేల జనాభాకు ఒక రెవెన్యూ అధికారిని నియమించాలన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో నరేంద్రప్రసాద్, భాస్కర్, సైదులు, వీరన్న, ఆనందరావు, అప్పారావు తదితరులు ఉన్నారు.



రఘునాథపాలెం తహసీల్దార్‌కు వినతి అందజేస్తున్న ఉద్యోగులు

కార్మికుల సమస్యలపై మేయర్‌కు వినతి



మేయర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం

మయూరిసెంటర్: ఖమ్మంనగర పాలకంలో కార్మికుల సమ స్యల పరిష్కరించాలని కోరుతూ నూతనంగా ఏర్పడిన ఏఐటీ యూసీ కార్యవర్గం మంగళవారం మేయర్ పాపాలాల్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీజీక్లెమెంట్, సింగు నర్సింహారావు, మంద వెంకటేశ్వర్లు మాట్లాడారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మునిసిపల్ కార్మికులను కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రతినెలా వేతనాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నగరకార్యదర్శి నకిరకంటి కృష్ణ, బొడ్డుపాపారావు, కుక్కల హనుమంతు, ఉప్పెర నర్సయ్య, బుచ్చయ్య, చిర్ర వెంకన్న, కర్రి సురేష్, మణెమ్మ, టి.నాగమణి పాల్గొన్నారు.

'టీమాస్ సదస్సును విజయవంతం చేయాలి'

మయూరిసెంటర్: ఈనెల 10న ఖమ్మంలో భక్తరామదాసు కళాక్షేత్రంలో ప్రజా సంఘాల సామాజిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లానాయకుడు వై.విక్రం కార్మికులను కోరారు. మంగళ వారం జరిగిన టుటౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కేసీఆర్ పాలన అస్తవ్యస్తంగా ఉందని, కార్మికుల సంక్షేమం మరిచి పరిపాలిస్తున్నదన్నారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల10న జరిగే టీమాస్ జిల్లా సదస్సు విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో నర్రారమేష్, కె.గురుమూర్తి, తాళ్లూరి రాము, సాయిబాబా, ఆర్టీసీ బాబు, పాషా, సైదులు, రెడ్డి, హరి, వెంకన్న, చిరంజీవి పాల్గొన్నారు.

న్యాక్ ద్వారా స్వయంఉపాధి శిక్షణ

ఖమ్మంకార్పొరేషన్: ఖమ్మం పట్టణానికి చెందిన నిరుద్యోగ యువతకు మెప్మా సహకారంతో ఉచిత శిక్షణతోపాటు ఉపాధి కల్పిస్తామని నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) అసిస్టెంట్ డైరెక్టర్ జి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు లేదాఐటీఐ ఆ పైన చదివిన 18 నుంచి 35 ఏళ్లలోపు నిరుద్యోగ యువత మూడునెలల శిక్షణిస్తా మన్నారు. పెయిటింగ్, డెకరేషన్, ప్లంబింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, హౌజ్‌వైరింగ్‌లలో శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి కల్పిస్తారని అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ తెలిపారు. శిక్షణాకాలంలో ఉచిత భోజనం, సేఫ్టీ యూనిఫారం, పుస్తక సామగ్రి ఇస్తామన్నారు. ఆసక్తిగల నిరుద్యోగులు పూర్తి వివరాలతోపాటు ఆరు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్లతో ఈనెల 16వతేదీలోపు ఇల్లెందు రోడ్డులోని ప్రగతి మోడల్‌స్కూల్ పక్కనగల న్యాక్ శిక్షణ కేంద్రంలో దరఖాస్తులు అందించాలన్నారు. వివరాలకు 9177368432, 9985603226, 9701951307, 9440785992 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

తపాలా కార్యాలయాన్ని సందర్శించిన విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్: స్థానిక హార్వెస్ట్ టెండర్ రూట్స్ పాఠశాల యూకేజీ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా మంగళవారం నగరంలోని తంతి తపాలా ప్రధాన కార్యాల యాన్ని సందర్శించారు. ఉత్తరాల బట్వాడా గతంలో ఎలా జరిగేది? ప్రస్తుతం ఎలా జరుగుతుందో వివరించారు. పోస్టాఫీస్ లో ఏమేమి ఉంటాయి, తదితర అంశాలను విద్యార్థులకు పోస్టుమాస్టర్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పార్వతీరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాక్టికల్‌గా అంశాలను చూపించడం వల్ల ఎక్కువ కాలం గుర్తుంటాయన్నారు. అందుకే ఇలాంటి ట్రిప్‌లను ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తపాలా సేవలను గురించి విద్యార్థులకు వివరిస్తున్న పోస్టల్ అధికారి

యూనిఫాంలేని పోలీసులే ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

డిజిటల్ ట్రాన్సక్షన్ సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ

ఖమ్మం స్పోర్ట్స్: జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు యూనిఫాంలేని పోలీసులని మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ అన్నారు. మంగళవారం నగరంలోని ఆర్జెసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రారంభ మైన డిజిటల్ ట్రాన్సక్షన్ శిక్షణ శిబిరంలో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను ఎన్ఎస్ఎస్‌లో పనిచేయడం ద్వారా పెంపొందించుకోవచ్చన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో డిజిటల్ లావాదేవీల అవసరా లను అవగాహన చేసుకోవాలని, దానిక నుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సదస్సులో పాల్గొన్న మునిసిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశఆర్థిక వ్యవస్థ లో నల్లధనం, లంచగొండితనం, దొంగ డబ్బు తదితర చెడుమార్గాలను తొలగించడానికి డిజిటల్ ట్రాన్సక్షన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ద్రవ్యరహిత ఆర్థిక వ్యవస్థ గురించి వివరించారు. డిజిటల్ ట్రాన్సక్షన్ ద్వారా పారదర్శకత పెరుగుతుందని అన్నారు. ఎన్ఎస్ ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ జగదీశ్వరరావు, సదస్సుకు నగరంలోని వివిధ కళాశాలల నుంచి వలంటీర్లు, కళాశాల ప్రిన్సిపాల్ బి. రామచంద్ర మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ లింగయ్య, పీవో జె.కృష్ణ పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన విద్యార్థులు



ప్రసంగిస్తున్న మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

కవి, చిత్రకారుడు ఎల్ఎన్ మూర్తికి నివాళి

మయూరిసెంటర్: ఇటీవల అనారోగ్యంతో మరణించిన కవి, చిత్రకారుడు సాహిత్య వ్యక్తి అయిన ఎల్ఎన్ మూర్తికి తపాలాశాఖ, తెలంగాణ సాహిత్య రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి జిల్లాల తరపున మంగళవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ సాహిత్య అనుబంధంలో దాదాపు 18 సంవత్సరాలుగా అనుభవం ఉండి తపాలాశాఖ ఉద్యోగుల సంఘం నాయకుడిగా చిత్రలేఖనంలో మంచి ప్రావీణ్యం ఉన్న వ్యక్తిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. సంతాపం తెలిపిన వారిలో తెలంగాణ రాష్ట్ర కమిటీ కన్వీనర్ ఆనందచారి, రాష్ట్ర కమిటీ సభ్యులు కపిల రాంకుమార్, జిల్లా సాహితీ అధ్యక్ష, కార్యదర్శులు కన్నెగంటి వెంకటయ్య, సునంద, పోతగాని సత్యనారాయణ, దుర్గా ప్రసాదరావు, శేషగిరి, రమేష్, సుబ్బారావు పాల్గొన్నారు.

18న టీటీటీఎఫ్ ధర్నా

ఖమ్మం ఎడ్యుకేషన్: ఉపాధ్యాయుల సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ ఈనెల 18న డీఈవో కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని టీఎస్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు మంగ్యానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

బీసీ స్టడీసర్కిల్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్: టీఎస్ బీసీ స్టడీసర్కిల్‌లో గురుకుల టీచర్ భాషా పండితులు మెయిన్స్ రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత తెలిపారు. ఈనెల 11వ తేదీలోగా ఖమ్మం, భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలకు చెందిన బీసీ అభ్యర్థులు దరఖాస్తుల్ని ఖమ్మంలోని తమ కార్యాలయంలో నేరుగా అందజేయాలన్నారు. వివరాలకు 08742- 227427, 9573859598 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ధ్రువపత్రాల జారీ ఎలా ?

● కీలక ఉద్యోగుల బదిలీతో ప్రశ్నార్థకం.. ● ధ్రువపత్రాల జారీలో జాప్యం

ఖమ్మం టౌన్: ఖమ్మం అర్బన్ ఎంఆర్‌వో కార్యాలయంలో ఇద్దరు కీలక ఉద్యోగులు బదిలీ కావడంతో ధృవపత్రాల జారీలో తీవ్రజాప్యం ఏర్పడే పరిస్థితి నెలకొంది. ఇటీవలవరకు ఈ ఇద్దరు ఉద్యోగులకు ఓటర్ల సగ్ర సర్వే విధులు కేటాయించడంలో ధృవపత్రాలు భారీగా పేరుకుపోయాయి. ప్రస్తుతం సదరు ఉద్యోగులకు బదిలీ కావడంతో ధృవపత్రాలు జారీలో ఇంకా తీవ్రజాప్యం అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే వివిధ రకాల ధృవపత్రాల కోసం ఖమ్మం ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ లు చేస్తున్నారు. నెలరోజుల క్రితం ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసిన వారు ఇప్పటికే ధ్రువపత్రాల కోసం తిరుగుతూనే ఉన్నారు.

ధృవపత్రాల విభాగంలో ఇద్దరు బదిలీ :

ఖమ్మం అర్బన్ ఎంఆర్‌వో కార్యాలయంలో ధృవపత్రాల జారీచేసే విభాగంలో టైపిస్ట్‌గా పనిచేస్తున్న నరేష్ ఉద్యోగోన్నతిపై సీనియర్ అసిస్టెంట్‌గా రఘునాధపాలెం ఎంఆర్‌వో కార్యాలయానికి బదిలీ అయ్యారు. అలాగే జనన ధృవపత్రాలు, కుటుం బసభ్యుల ధృవపత్రాలు తదితర ధృవపత్రాలు జారీచేసే విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ప్రవీణ్‌ను ఉద్యోగోన్నతిపై కామేపల్లి ఎంఆర్‌వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ చేశారు. దీంతో రెండు ముఖ్యమైన విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు బదిలీ కావడంతో ధృవపత్రాల జారీలో తీవ్ర జాప్యం ఏర్పడే అవకాశం ఉంది. కాగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్‌లకు సంబంధించిన లబ్దిదారుల వివరాలు కూడా జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ చూస్తుంటారు. ఆయన ఉద్యోగోన్నతిపై బదిలీకావడంతో ఈ పథకాల విషయంలో కూడా జాప్యం జరిగే అవకాశం ఉంది. కాగా బదిలీ అయిన ఉద్యోగులు నరేష్, ప్రవీణ్ స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు.

రోజుకు 500 దరఖాస్తులు..

వివిధ రకాల ధ్రువపత్రాల కోసం మీసేవా కేంద్రం ద్వారా ఖమ్మం ఎమ్మార్వో కార్యాలయానికి ప్రతిరోజూ 500 దరఖాస్తులు వస్తుంటాయి. ఆదాయ, కుల, నివాస, జనన ధ్రువపత్రం ఇలా అన్నిరకాల ధ్రువపత్రాలు తహసీల్దార్ కార్యాలయం నుంచే జారీచేయాలి. కులం, ఆదాయం, నివాసం తదితర ధ్రువపత్రాలు టైపిస్ట్ నరేష్ అప్‌లోడ్ చేస్తుంటారు. జనన ధ్రువపత్రాలు, కుటుంబ సభ్యుల ధృవీకరణ, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ తదితరాలను జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ అప్‌లోడ్ చేస్తారు. సంబంధిత డిజిటల్ కీ వీరి వద్దే ఉంటాయి. ప్రస్తుతం వీరిద్దరూ ఉద్యోగోన్నతిపై బదిలీకావడంతో ధృవపత్రాల జారీలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.



జేసీ దృష్టికి తీసుకువెళ్లాను
అర్బన్ ఎంఆర్‌వో జి. శ్రీలత :

ఇద్దరు ఉద్యోగులు బదిలీ అయిన నేపథ్యంలో ధృవపత్రాల జారీలో ఇబ్బందులు ఎదురవుతాయని జేసీ వినయ్‌కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లాను. ప్రత్యామ్నాయంగా వేరే ఉద్యోగులను పంపుతామని జేసీచెప్పారు. ధృవపత్రాల జారీలోజాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నాను. ప్రత్యామ్నాయ ఉద్యోగులు వచ్చాకే బదిలీ అయిన వారిని రిలీవ్ చేస్తాం.

ముగ్గురు ఎటాచ్‌మెంట్ సీఐల బదిలీ

ఖమ్మం క్రైం: జిల్లాకు చెందిన ముగ్గురు ఎటాచ్‌మెంట్ సీఐల బదిలీ మంగళవారం జరిగింది.. ఉమ్మడి రీజియన్ పరిధిలో 26 మంది సీఐలను బదిలీచేస్తూ పోలీస్‌శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.. కాగా వారిలో జిల్లాకు చెందిన వారు ముగ్గురున్నారు.. పోలీస్ కమిషనర్‌కు ఎటాచ్‌గా ఉన్న వీరికి పోస్టింగ్‌లను కల్పించారు.. కె.శ్రీనివాసరెడ్డి స్పెషల్ బ్రాంచ్ సీఐగా, కారేపల్లి ఎటాచ్‌మెంట్‌లో ఉన్న ఆంజనేయులుకు, మరో సీఐ సదానిరంజన్‌కు టాస్క్‌ఫోర్స్ సీఐలుగా పోస్టింగ్ ఇచ్చారు.

'క్షయవ్యాధి నివారణకు ప్రత్యేక కృషి'

కామేపల్లి: క్షయవ్యాధి నివారణకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు క్షయవ్యాది నివారణ సూపర్‌వైజర్ విజయకుమారి అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం క్షయవ్యాధి నివారణకు ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామాల్లో క్షయవ్యాధి సోకిన వ్యక్తులు సకాలంలో పరిక్షలు చేయించుకోని మందులు వాడాలన్నారు.

'విద్యార్థినులకు ఉత్తమ సేవలందించాలి'

కామేపల్లి: కస్తూరీగాంధీ బాలికల వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థినులకు ఉత్తమ సేవలందించాలని డీఈవో విజయ లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరీ బా గాంధీ బాలికల వసతిగృహన్ని ఆమె మంగళవారం సందర్శించారు. విద్యార్థినుల హాజరుశాతాన్ని పరిశీలించారు. అనంతరం భోజనశాలలను పరిశీలించారు. మోనుప్రకారం భోజనం అందించాలన్నారు. పదోతరగతి విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జీసీడీవో అజిత ఎస్‌హెచ్‌వో స్వాతి సిబ్బంది పాల్గొన్నారు.

'చెరువు శిఖం భూములను ఆక్రమిస్తే సహించేది లేదు'

కామేపల్లి: చెరువు శిఖం భూములను ఆక్రమిస్తే సహించేది లేదని కామేపల్లి తహసీర్ధార్ రమణి అన్నారు. మండలలోని కొండాయిగూడెం రెవెన్యూ పరిధిలోని కొండారెడ్డి చెరువును మంగళవారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడారు. కొండారెడ్డి చెరువులో అక్రమంగా కొందరు బావులు తీశారని ఆయకట్ట రైతులకు నీరు సక్రమంగా అందటం లేదని ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.

నకిలీ విలేకరుల దందా..

● స్వీట్ షాప్‌లో హల్ చల్
● వన్ టౌన్‌లో కేసు నమోదు!

ఖమ్మం క్రైం: విలేకరుల పేరుతో ఇద్దరు నకిలీలు సోమవారం ఖమ్మంలోని ఒక స్వీట్ షాప్‌లో హల్‌చల్ చేశారు.. దీంతో నకిలీ విలేకరుల ఘటన వెలుగులోకి వచ్చింది.. వీరిద్దరు ప్రముఖ పత్రికల పేర్లతో పాటు నగరానికి చెందిన రాజకీయ నాయకుడి పేరును ఉపయోగించారు.. వీరిద్దరూ కలిసి స్థానిక బోనకల్ క్రాస్‌రోడ్‌లోని చిప్స్ స్వీట్ దుకాణంలో గంటల పాటు తమ దందా కొనసాగించారు.. తాము ఇద్దరం విలేకరుల మని టీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు, కార్పొరేటర్ అనుచరుల మని బెదిరించారు.. ఇద్దరిలో ఒకరు తన పేరు నాగరాజు అనితాను తన పక్కన ఉన్న వ్యక్తి మరో ప్రముఖ పత్రికకు చెందిన విలేకరి మహబూబ్ అంటూ పరిచయం చేశాడు.. బాధితులైన స్వీట్ షాప్ నిర్వాహకులు అర్జున్, సంతోష్ ల కథనం ప్రకారం.. సోమవారం మధ్యా హ్నం మూడు గంటలకు ఇద్దరు వ్యక్తులు దుకాణానికి వచ్చి స్వీట్లు, చిప్స్ కొనుగోలు చేశారు.. రూ.300 బిల్ కాగా డబ్బులు ఇవ్వకుండా బూతులు తిట్టారు.. పైగా దుకాణ దారుడే డబ్బులివ్వాలని బెదిరించారు. ఎంతగా సర్దిచెప్పినా వారు వినక పోవడంతో దుకాణదారుడు పోలీసులకు సమాచారం అందించాడు. నిందితులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించినట్లు తెలిసింది.

'పర్యావరణ బాధ్యత ప్రతీ ఒక్కరిది'

మయూరిసెంటర్: మూడో విడత హరితహారంలో భాగంగా నగరంలో లోటస్ అపార్ట్‌మెంట్ లో మంగళవారం మునిసిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, సీఐ రాజిరెడ్డి, ఏఈ నవ్యజ్యోతి ఆధ్వర్యంలో 300 మొక్కలునాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు సమాజంలో పర్యావరణం కలుషితమవుతుందని, మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఐ సుబ్బయ్య, నరేంద్ర, బ్రహ్మ కుమారీ గీత, లోటస్ హెవనో బిల్డర్‌స చంద్రశేఖర్, ప్రకాష్, లోటస్‌హెవనో అధ్యక్ష, కార్యదర్శులు నున్నా రవి, హరి గోపాల్, రాజేంద్ర ప్రసాద్, నగేష్, నాగేశ్వరరావు, వెంకటనారాయణ, వి.లక్ష్మి , ఖాసీం పాల్గొన్నారు.



హరితహారంలో పాల్గొన్న మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

గుట్కాల స్వాధీనం

ఖమ్మం క్రైం: ఖమ్మం నగరంలో మంగళవారం టూటౌన్ పోలీసులు దాడులు జరిపి 164 గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.. గట్టయ్య సెంటర్‌లో, సరితా క్లినిక్ సెంటర్‌లో గుట్కా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల నుంచిగుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు.. వీరిద్దరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు..

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	40
వంకాయ	30
బెండకాయ	20
పచ్చిమిర్చి	34
కాకరకాయ	30
బీరకాయ	30
సొరకాయ	10
దొండకాయ	18
పొట్లకాయ	30
దోసకాయ	30
చిక్కుడు	50
గోరుచిక్కుడు	34
క్యాబేజీ	20
ములక్కాయ(1)	3
ఆలుగడ్డ	14
చామగడ్డ	34
క్యారెట్	64
బీట్‌రూట్	34
ముల్లంగి	40
కంద	60
బీన్స్	60
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	25

- ఖమ్మం స్పోర్ట్స్

నగరంలో చిరుజల్లు...

నగరంలో మంగళవారం చిరుజల్లు కురిసింది.. పగలు ఎండవేడి.. కాసేపు ఉక్కపోత..ఆవెంటనే ఆకాశం మేఘావృతమై.. ఇలా వివిధ రకాల మార్పులతో ప్రజలు కాసేపు అచ్చెరువొందారు.. చిరుజల్లులో తడిసి కాస్త అవస్థకు లోనయ్యారు...



చిన్నారికి గొడుగు ఆసరాగా..



అటు వాన.. ఇటు ట్రాఫిక్ రద్దీ..





వానలో ప్రజల ఇక్కట్లు

గుట్కాలు స్వాధీనం

నేలకొండపల్లి: నేలకొండపల్లి పోలీసులు మంగళ వారం సాయంత్రం రూ.15 వేల విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీ సుకున్నారు. చెన్నారంలోని నగేష్, లక్ష్మీనారాయణల కిరాణా దుకాణాలపై దాడులు చేశారు. దాడుల్లో రూ.15వేల విలువైన అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసు కున్నారు. ఎస్ఐ సుమన్, సిబ్బంది మల్లయ్య, ఉపేందర్, అజయ్, శ్రీనులు అంబర్లు పట్టుకున్న వారిలో ఉన్నారు.

అధ్వానంగా
అంతర్గత రహదారులు

అడుగడున గుంతలు ● స్థానికుల ఇబ్బందులు ● పట్టించుకోని పాలకులు ● ఇదీ సాయినగర్ దుస్థితి


సాయికృష్ణానగర్‌లో రోడ్డుపై ఏర్పడిన పెద్దగుంత

ఖమ్మంస్పోర్ట్స్: ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలో ఉన్న సాయికృష్ణనగర్, రాజీవ్‌గృహకల్ప ప్రాంతాలలలో అం తర్గత రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. రెండు అడుగులు లోతుమేర గుంతలు పడి వాహనాల రాకపోకలకు వాహన దారులకు ఇబ్బందులు కలిగిస్తూ వర్షం వస్తే చెరువుల్లా తలపిస్తున్నాయి. సాయికృష్ణన గర్‌లో నాలుగో తరగతి ఉద్యోగు లకు స్థలాలు కేటాయించాగా అక్కడ ఇళ్లు నిర్మిం చుకుని నివా సం ఉంటుండగా రాజీవ్‌గృహ కల్పలో అప్పటి ప్రభుత్వం నిరుపేదలకు కేటాయిం చింది. ఇక్కడి అంతర్గత రహదారులు గుంత లమయంగా తయార య్యాయి. ఆటోలో ప్రయాణిం చాలన్నా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈప్రాంతం పోలేపల్లి పంచాయతి పరిధిలో ఉండడం వల్ల పంచాయతీ పాలకులు పట్టించుకో వడంలేదని స్థానికు లు వాపోతున్నారు. వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడు తు ఆటోలలో ఈరోడ్లపై తిరగడం వల్ల ప్రతి నెలా రిపేర్లు వస్తున్నాయని ఆవేదన చెందు తున్నారు

మంత్రిగారి ఇలాకా

రాజీవ్‌గృహకల్ప, సాయికృష్ణనగర్‌లో సుమారు పదేళ్లనుంచి ప్రజలు నివసిస్తున్నా రు. నాటినుంచి నేటివరకు అంతర్గత రోడ్లు లేక స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈప్రాంతం మంత్రి తుమ్మ ల నాగేశ్వరరావు నియోజకవర్గం పరిధిలో ఉండడంతో రోడ్లు అభివృద్ధి చెందుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


రోజు ఇలా ఇబ్బందులు పడాల్సిందే..

నడుమ నొప్పులు వస్తున్నాయి
ఉమ, స్థానికురాలు



ఈరోడ్లపై ప్రయాణించడం వల్ల నడు ము నొప్పులు వస్తున్నాయి. ఆటోలోకాని, ద్విచక్రవాహనంపై కాని ప్రయా ణించాలంటే భయమేస్తోంది. బంధువులు సైతం ఈరోడ్లను చూసి భయపడి తమ ఇళ్లకు రావడంలేదు. అధికారులు స్పందించి తక్షణమే రోడ్లను బాగుచేయించాలి.

వాహనాలకు తప్పని రిపేర్లు
ఉపేందర్, ఆటోడ్రైవర్



ఈగుంతలలో ప్రయాణించడం వల్ల ఆటోలు వెంటవెంటనే రిపేరుకు వస్తున్నా యి. తాముసంపాదించిన డబ్బులన్నీ రిపేర్లకే పెట్టాల్సి వస్తుందని, నగరానికి ఇంత దగ్గరగా ఉన్న ఎవరు పట్టించుకోవ డం లేదు. సమస్యను పరిష్కరించాలి.

కూసుమంచి సమాచారం

తహసీల్దార్	97013 46958
ఎంపీడీవో	94409 06916
సీఐ	94409 04879
ఎస్ఐ	94409 04884
ఎక్సైజ్ సీఐ	94409 02672
ఎంఈవో	94412 74719
ఏవో	88866 14227
ఏడీఈ ట్రాన్స్‌కో	94408 11530
ఏఈ ట్రాన్స్‌కో	94408 11544
ఏఈ పీఆర్	98492 54242
ఈవోపీఆర్‌డీ	94906 10820
డీఈ ఆర్‌డబ్ల్యూఎస్	98483 34435

కారు అపహరణ

ఖమ్మంరూరల్: యజమానికి తెలియ కుండా డ్రైవర్ కారు అపహరించుకుపో యిన సంఘటన ఖమ్మంరూరల్ మండలం సత్యనారాయణపురంలోని సాయిగణేష్ నగ ర్‌లో సోమవారం రాత్రి జరిగింది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం జాడేపల్లి రాము సాయిగణేష్ నగర్‌లో నివసిస్తున్నా డు. సోమవారం రాత్రి కారు బయట పెట్టి ఇంటిలోనికి వెళ్లగా తన డ్రైవర్ అడుసిమిల్లి ఆదిత్య కారును అపహరించుకుపోయాడు. కారులో ఏటీఎం కార్డు, సెల్ ఫోన్ ఉంది. దీంతో రాము పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంజారాల సంస్కృతికి ప్రతీక తీజ్


గుర్వాయిగూడెంలో తీజ్‌వేడుకలు జరుపుకొంటున్న బంజారాలు

కూసుమంచి: బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బి.సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గుర్వాయిగూడెంలో మంగళ వారం తీజ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న సంస్కృతిని బతికించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్ర మంలో గ్రామసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ బిక్షం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

'కేసీఆర్ ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి'



ఖమ్మంరూరల్: రాష్ట్రంలో కేసీ ఆర్ అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి శ్రీధర్‌రెడ్డి కోరారు. ఖమ్మంరూరల్ మండలం ఎం.వెంకటాయ పాలెంలో మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు వీరభద్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ, టీఆర్ఎస్‌కి ప్రత్యామ్నాయ శక్తిగాఉంటుందని ప్రజలు ఆకాంక్షి స్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలు కృషిచేయా లని కోరారు. సీఎం కేసీఆర్ అనేక హామీలుఇచ్చి వాటిని విస్మరించారన్నారు. మోదీ పథకాలను ఇంటింటికి చేరేవిధంగా బీజేపీనాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌ప్రతాప్ మాట్లాడుతు టీఆర్ఎస్ అనుసరిస్తున్నప్రజా వ్యతిరేక విధానా లపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో నాయకులు వీరెల్లి లక్ష్మయ్య, నరేంద్రనాద్, ఉదయ్, రాంబాబు, శ్రీదేవి పాల్గొన్నారు.

బ్యాంకుల్లో అధికారుల తనిఖీలు

కూసుమంచి: మండలంలోని పలు బ్యాంకులలో పోలీసు, టాస్క్‌ఫోర్స్, రెవెన్యు అధికా రులు తనిఖీలు చేపట్టారు. నాయకన్‌గూడెం, కూసుమంచి ఎస్‌బీఐ బ్రాంచ్‌లు, పాలేరు ఆంధ్ర బ్యాంకు, కూసుమంచి, పాలేరు ఏపీజీవీబీ బ్రాంచ్, డీసీసీబీ బ్యాంకుల్లో ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. కలెక్టర్ లోకేష్‌కుమార్ అన్నిమండలాల్లో బ్యాంకుల్లో రైతులు పెట్టిన పాసు పుస్త కాలు, పహాణీలు తనిఖీ చేయాలని తహసీల్దార్‌లను ఆదేశించారు. తహసీల్దార్ కృష్ణ, డీటీ ఇమ్రాన్, ఆర్ఐ లక్ష్మణ్, నర్సమాంబ, ఎస్ఐ రఘు, తదితరులు ఉన్నారు. ఈఏడాది రెన్యువల్ చేసిన పాస్ పుస్తకాలన్నీ తనిఖీ చేస్తున్నట్లు తహసీల్దార్ కృష్ణ విలేకరులకు తెలిపారు.

మధుపై కేసులు ఎత్తివేయాలి: ఎన్డీ

నేలకొండపల్లి: సీపీఐ(ఎంఎల్)న్యూడెమొక్రసీ అటవీ ప్రాంత రీజినల్ కార్యదర్శి, ఆవునూరి మధుపై ప్రయోగించిన కేసులను ఎత్తివేయాలని ఎన్డీ జిల్లా నాయకుడు సీవై పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నేలకొండపల్లిలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం 35 సంవత్సరాలుగా ఉద్యమిస్తున్న మధుపై ఈ చట్టాన్ని ప్రయోగించటం ఏమిటన్నారు. సమావేశంలో పగిడికత్తుల నాగేశ్వరరావు, శ్రీనివాస రావు, పగిడికత్తుల రామదాసు, లక్ష్మి, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన హక్కులు కాపాడాలి

ఖమ్మంరూరల్: గిరిజన హక్కులు పోరాడి సాధించుకోవాలని తెలంగాణ గిరి జన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీర భద్రం కోరారు. మండల పరిధిలోని కస్నా తండాలో మంగళవారం గిరిజన దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈకార్య క్రమంలో డాక్టర్ మిర్లే, రామ్మూర్తి, వెంక టయ్య, బానోతు రామ్మూర్తిపాల్గొన్నారు

ఎస్సీ వర్గీకరణను చేయాలి

నేలకొండపల్లి: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకర ణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పీఎస్ కార్యకర్తలు మంగళ వారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.

వీఆర్‌వోల సమస్యలు పరిష్కరించాలి

గ్రామ రెవెన్యూ ఉద్యోగుల ఆందోళన ● తహసీల్దార్‌కు వినతి

నేలకొండపల్లి: సమగ్ర భూసర్వే నిర్వహించి, రెవెన్యూ రికార్డు లను ఆధునికీకరించాలని, అధికారిక విధుల్లో వీఆర్వోలకు అవుతున్న ఖర్చును ప్రభుత్వమే భరించాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా నాయకుడు ధరావత్ భాస్కర్ డిమాండ్ చేశారు. మం గళవారం వినతిపత్రాన్ని తహసీల్దార్ సైదులుకు అందచేశారు. అనం తరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీఆర్వోలు తమ సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారన్నా రు. గ్రామాల్లో వీఆర్వోలకు కార్యాలయాలు ఏర్పాటుచేయాల న్నారు. లేక ఇబ్బందులు పడతున్నారన్నారు. వీఆర్వోలకు పనిభారం ఎక్కువైం దని, ప్రతి మూడువేల జనాభాకు ఒక రెవెన్యూ గ్రామం ఏర్పాటు చేసి, ఒక వీఆర్వోను నియమించాలన్నారు. వీఆర్వోల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్.జానిమియా, కె.పాపారావు, ఆదిబా బు, అర్జున్, నన్నెసాహెబ్, నర్సింహారావు, ఉపేందర్, నర్సయ్య, కృష్ణ ప్రసాద్, లతీఫ్, నర్సిరెడ్డి, లక్ష్మయ్య, గురవయ్య తదితరులున్నారు.

కూసుమంచి: సమస్యలు పరిష్కరించాలని కోరుతు మండలం లోని వీఆర్‌వోలు తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వీఆర్‌వోలు మాట్లాడుతూ పని భారం పెరిగి మాన సిక ఆందోళనకు గురికావాల్సి వస్తుందని ఆరోపించారు. సాదాబై నామా పట్టాల పంపిణీ, హైవే రహదారి సర్వే, ఎస్ఆర్ఎస్పీ కాల్వల నిర్మాణం కోసం భూసేకరణ చేసినట్లు తెలిపారు. వెంటనే రికార్డుల ప్యూరిఫికేషన్ వారంలో అయ్యేది కాదని దానికి మరింత సమయం కావాలని తెలిపారు. గ్రామాల్లో వీఆర్‌వో కార్యాలయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాము, కార్యదర్శి బిక్షం, జిల్లా నాయకులు నర్సిం హారావు, నాగుల్‌మీరా, తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వీఆర్‌వోలు